జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 81 విశాఖపట్నం సోమవారం 06 డిసెంబరు 2021 8 పేజీలు వెల : 5.00

భారత్‌లో...

## ఒమిక్రాన్ టెర్రర్

### 21కి పెరిగిన కేసులు...




ముంబై: దేశంలో ఒమైక్రాన్ వేరియంట్ విజృంభిస్తోంది. దేశంలో ఒకే రోజు 16 ఒమైక్రాన్ కేసులు వెలుగుచూడడం ఆందోళన కలిగిస్తోంది. తాజా కేసులతో కలుపుకుని దేశంలో ఇప్పటి వరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్య 21కి పెరిగింది. 44 ఏళ్ల మహిళ తన ఇద్దరు కుమార్తెలతో కలిసి నైజీరియాలోని లాగోస్ నుంచి గత నెల 24న పూణె చేరుకుంది. అనంతరం పింప్రి–చించ్‌వాడ్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసిస్తున్న తన సోదరుడి వద్దకు వెళ్లింది. ఒమిక్రాన్ వేరియంట్ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు నైజీరియా నుంచి వచ్చిన తల్లీ కుమార్తెలతోపాటు ఆమె సోదరుడు, అతడి ఇద్దరు కుమార్తెలు కలిపి మొత్తం ఆరుగురికి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారి నమూనాలను పూణెలోని జాతీయ వైరాలజీ ఇనిస్టిట్యూట్‌లో పరీక్షల కోసం పంపారు. తాజాగా, సాయంత్రం నివేదికలు రాగా, ఆరుగురికీ ఒమిక్రాన్ సోకినట్టు నిర్ధారణ అయింది. అలాగే, ఫిన్లాండ్ నుంచి పూణె వచ్చిన మరో వ్యక్తి (47)లోనూ ఒమైక్రాన్‌ను గుర్తించారు. ఫలితంగా ఒక్క మహారాష్ట్రలోనే ఒమైక్రాన్ కేసుల సంఖ్య 8కి పెరిగింది. అలాగే, రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని ఆదర్శనగర్‌కు చెందిన ఒకే కుటుంబంలో 9 మంది ఒమైక్రాన్ బారినపడ్డారు. వీరు కూడా సౌతాఫ్రికా నుంచే వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఇప్పటికే కర్ణాటకలో రెండు, గుజరాత్‌లో ఒకటి, ఢిల్లీలో ఒకటి, ముంబైలో ఒకటి చొప్పున ఒమైక్రాన్ కేసులు బయటపడ్డాయి. వీటితో కలుపుకుని దేశంలో నమోదైన మొత్తం ఒమైక్రాన్ కేసుల సంఖ్య 21కి పెరిగింది.



## రోశయ్యకు.. కన్నీటి వీడ్కోలు

హైదరాబాద్: మాజీ సీఎం రోశయ్య అంత్యక్రియలు పూర్తైయ్యాయి. ప్రభుత్వ లాంఛనాలతో ఆయనకు అంత్యక్రియలు నిర్వహించారు. రోశయ్య అంత్యక్రియలకు ప్రముఖులు హాజరైనారు. రోశయ్య శనివారం ఉదయం ఆయన కన్నుమూశారు. ఉదయాన్నే 5.30కి నిద్రలేచిన ఆయన.. కాలకృత్యాల అనంతరం మళ్లీ నిద్రపోయారు. సాధారణంగా ఉదయం 7.15కి నిద్రలేస్తారు. 7.30 వరకూ లేవకపోవడంతో.. ఆయన నాడి పరిశీలించిన కుటుంబసభ్యులు వెంటనే బంజారాహిల్స్ రోడ్ నంబర్–10లోని స్టార్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో మార్గమధ్యంలోనే ఆయన తుదిశ్వాస విడిచారు. రోశయ్య పార్థివ దేహాన్ని ప్రజల సందర్శనార్థం గాంధీభవన్‌లో ఉంచారు. అక్కడి నుంచి దేవరయాంజల్‌లోని వ్యవసాయ క్షేత్రంల అధికార లాంఛనాలతో రోశయ్య పార్థివదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. రోశయ్య మృతిపై తెలంగాణ ప్రభుత్వం మూడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించింది. అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా శనివారం నుంచి సోమవారం దాకా సంతాప దినాలుగా పాటిస్తున్నట్లు తెలిపింది.

## రజతంతో సరిపెట్టుకున్న సింధు




బాలి: ఇండోనేషియాలోని బాలిలో జరుగుతున్న బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు రజత పతకం సాధించింది. దక్షిణ కొరియా క్రీడాకారిణి యాన్ సేయంగ్‌తో ఈ రోజు జరిగిన ఫైనల్స్‌లో సింధు పేలవ ప్రదర్శన కనబరించింది. 16–21, 12–21తో వరుస సెట్లలో ఓడి రజతంతో సరిపెట్టుకుంది. మ్యాచ్‌లో తొలి నుంచి పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తూ వచ్చిన సేయంగ్.. ఏ దశలోనూ సింధుకు అవకాశం ఇవ్వలేదు. ఫలితంగా 40 నిమిషాల్లోనే మ్యాచ్ ముగిసింది. ఈ విజయంతో సేయంగ్ ఖాతాలో అరుదైన రికార్డు వచ్చి చేరింది. ఈ టైటిల్ నెగ్గిన తొలి దక్షిణ కొరియా క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. అంతేకాదు, బాలిలో సేయంగ్‌కు ఇది వరుసగా మూడో టైటిల్ కావడం గమనార్హం. గత రెండు వారాల్లో జరిగిన ఇండోనేషియా మాస్టర్స్, ఇండోనేషియా ఓపెన్ టైటిళ్లను కూడా గెలిచిన సేయంగ్.. సింధును ఓడించి ముచ్చటగా మూడో టైటిల్‌ను సొంతం చేసుకుంది. సేయంగ్ గొప్ప క్రీడాకారిణి అని, ఆమెతో పోరు అంత ఈజీ కాదని తనకు ముందే తెలుసని సింధు పేర్కొంది. అయితే, తాను మాత్రం స్వర్ణం కోసమే ఆడినట్టు తెలిపింది.

## ఎన్‌కౌంటర్‌లో పొరపాటు..

### 14 మంది పౌరులు, జవాన్ మృతి

కొహిమా: నాగాలాండ్‌లో సైనిక సిబ్బంది కాల్పుల్లో పొరపాటు కారణంగా 14 మంది పౌరులు సహా జవాన్ మృతి చెందారు. స్థానిక మీడియా కథనం ప్రకారం, నాగాలాండ్‌లోని ఎన్ఎస్‌సీఎన్ (కే)లోని ఓ వర్గం సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో మయన్మార్ సరిహద్దుల్లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్న భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. మోన్ జిల్లాలోని ఓటింగ్–టిరు గ్రామాల మధ్యలో ఈ ఆపరేషన్ జరుగుతుండగా, రోజు కూలీలు ప్రయాణిస్తున్న వాహనం కూడా అక్కడికి చేరింది. అయితే అందులో ఉన్న ఉగ్రవాదులే అని అనుమానంతో సైనికులు కాల్పులు జరిపారు. ఈ ఘటన శనివారం సాయంత్రం నాలుగు గంటలకు జరిగినట్లు నాగాలాండ్ ప్రభుత్వం పేర్కొంది.కాగా, ఈ ఘటన అనంతరం నాగాలాండ్‌లో పరిస్థితులు తీవ్రంగా మారాయి.



నాగాలాండ్ వ్యాప్తంగా మొబైల్ ఇంటర్నెట్ సేవలతో పాటు బల్క్ మెసేజ్ సేవలను రద్దు చేశారు. అంతే కాకుండా సిట్ దర్యాప్తుకు కూడా ఆదేశించారు. ఈ దర్యాప్తును కోర్టు పర్యవేక్షిస్తుందని, ఈ ఘటనలో భాగస్వామ్యమైన (మిగతా 7లో..)

## జగన్ ప్రభుత్వంలోనే ఎయిడెడ్‌కు జీవం

**కాగ్ నివేదికలో వెల్లడైన వాస్తవం**

**ఆ సంస్థలకు 2019–20లో రూ.10,048 కోట్ల గ్రాంటు**




అమరావతి: ఎయిడెడ్ విద్యాసంస్థలకు పూర్వవైభవం తీసుకొచ్చే విషయంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ చిత్తశుద్ధి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో మరోసారి తేటతెల్లమైంది. అలాగే పట్టణ, గ్రామీణ సంస్థలు, సహకార సంస్థలకు ఆర్థిక సాయం, విద్యుత్ రాయితీల విషయంలోనూ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలోనే అత్యధిక మేలు జరిగింది. అన్ని రకాల ఎయిడెడ్ విద్యా సంస్థలకు చంద్రబాబు హయాంలో 2018–19లో రూ. 9,600 కోట్లు గ్రాంటుగా ఇవ్వగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2019–20లో రూ. 10,048 కోట్లు గ్రాంటుగా ఇచ్చినట్లు కాగ్ పేర్కొంది. అధికారంలో ఉండగా ఖాళీల భర్తీలు చేపట్టకుండా, సరైన పర్యవేక్షణ చేయకుండా ఎయిడెడ్ సంస్థలను కునారిల్లేలా చేసిన చంద్రబాబు ఇప్పుడు వాటికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సీఎం జగన్ కృషి చేస్తుంటే బురద జల్లుతుండడం విడ్డూరంగా ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే ఒక్క అమ్మ ఒడి పథకం కోసం 2019–20 ఆర్థిక ఏడాదిలోనే రూ. 6,349.47 కోట్లు వ్యయం చేసినట్లు కాగ్ వెల్లడించింది. ఇక విద్యుత్ రాయితీలను చంద్రబాబు ప్రభుత్వం భారీగా కుదించేసినట్లు నివేదికలో తేలింది. సీఎం జగన్ వచ్చిన తర్వాత విద్యుత్ రాయితీల కోసం ఏకంగా నాలుగున్నర రెట్లు ఎక్కువ ఖర్చు చేశారు. 2019–20లో వైఎస్సార్ 9 గంటల ఉచిత విద్యుత్ కోసమే రూ. 4,919.84 కోట్లను వ్యయం చేసినట్లు కాగ్ పేర్కొంది. ఇక సహకార సంస్థలకు గత ప్రభుత్వం కేవలం రూ. 543 కోట్లు కేటాయించి పూర్తిగా నిర్వీర్యం చేస్తే.. ప్రస్తుత ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ. 9,487 కోట్లు గ్రాంటుగా ఇచ్చినట్లు వెల్లడైంది.

## వాయుగుండంగా బలహీనపడిన జవాద్

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన జవాద్ తుపాను ఆదివారం సాయంత్రానికి వాయుగుండంగా బలహీనపడింది. ప్రస్తుతం వాయవ్య బంగాళాఖాతం పరిసరాల్లో పూరి తీరం వైపు 18 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఇది విశాఖపట్నానికి తూర్పు ఈశాన్యంగా 370 కిలోమీటర్లు, ఒడిశాలోని పూరికి 50, గోపాల్‌పూర్‌కు 130, పారదీప్‌కు



100 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది ఉత్తర ఈశాన్య దిశగా ప్రయాణించి తీవ్ర అల్పపీడనంగా బలహీనపడి పశ్చిమ బెంగాల్ వైపు వెళుతుందని వాతావరణశాఖ తెలిపింది. ఆ తరువాత 24 గంటల్లో పూరి సమీపంలో తీరం దాటుతుందని పేర్కొంది. దీని ప్రభావంతో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు మినహా (మిగతా 2లో..)

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# గేరా రాజశేఖర్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రిటైర్డ్ డ్రిల్ మాస్టర్ గేరా రాజశేఖర్ ఆదివారం తెల్లవారుజామున గుండెపోటు కారణంగా మృతి చెందడం జరిగింది. గేరా రాజశేఖర్ మరణవార్త తెలుసుకున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, గేరా రాజశేఖర్ మరణం విచారకరం. రాజశేఖర్ వంటి నిబద్ధత గల నాయకులు అరుదు. తెలుగుదేశం పార్టీ దళిత విభాగంలో క్రియాశీలక నాయకులని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు. పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించే రాజశేఖర్ వంటి నాయకున్ని కోల్పోవడం, పార్టీకి తీరని లోటు అని తెలిపారు. గేరా రాజశేఖర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ శ్రేణులంతా రాజశేఖర్ మరణ వార్త తెలియగానే ఉదయం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించడం జరిగింది. రాజశేఖర్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మానం వెంకటేశ్వర్లు, నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్, ఇనగంటి జగదీష్, షేక్ నజీరున్నీసా బేగం, జరీనా సుల్తానా, మద్దూరి వీరారెడ్డి, నాతాని ఉమామహేశ్వర రావు, భీమవరపు సుబ్బారావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజిమదన్మోహన్, ముద్దన నాగేశ్వరరావు, షేక్ అబ్దుల్ ఖుమీర్, %ూ.ా%.సుభాని, పావులూరి శ్రీనివాస రావు, (టిడిపి కౌన్సిలర్స్ గంగా శ్రీనివాసరావు, పాములపాటి శివ కుమారి, కొత్త కుమారి, జంగా సుజాత, కంచర్ల కరుణ, కూనల ప్రమీల, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, రాయని హరిత), కొండా వీరయ్య, జరుగుమల్లి చెన్నయ్య, అందేలా శౌరి, మద్దుమాల రవి, పిల్లి కోటి, బొంతా వేణు, కేసానుపల్లి రమేష్, బెజ్జం రవి, %ఎ%. సుబ్బారావు, నూలు రాజేష్, గట్టుపల్లి మాణిక్యరావు, లెనిన్, ముకిరి వీరా%శీ%జనేయులు, రాజేష్, కంపర్తి ప్రతాప్, ఇనగంటిబెజిమాన్, నూతలపాటి రాంబాబు, షేక్ కరిముల్లా, తాడిమల్ల సుందరయ్య, దగ్గుమల్లి సాంబశివరావు, తనుబోద్ది హరిబాబు, కొత్త కోటేశ్వర రావు, అంబటి సోంబాబు, షేక్ జాకీర్, గుర్రంనాగపూర్ణ చంద్రరావు, షేక్ సుబానిని (గోల్డ్), ఈపూరిబ్రహ్మానంద%శీ, ప్రసాద్, మద్దిబోయిన శివ, గాలం కోటేశ్వరరావు, పందు శ్రీను, జంగా వినాయకరావు, షేక్ ఖాజా మోహిద్దిన్, మురకొండ మల్లిబాబు, షేక్ అజారుద్దీన్, షేక్ జానీ బాష, షేక్ కరిముల్లా(ముల్లా), యస్ యంసుభాని, ఎంబిటివహాబ్, కందుల రమణ, షేక్ అబ్దుల్ బాష, యనమందల పోతురాజు, తూబాటి శ్రీహరి, అరెకట్ల కోటేశ్వర రావు, కల్లి వీరారెడ్డి, షేక్ యాసీన్, అమరా రమాదేవి, పోపూరిలక్ష్మి, షేక్ గౌస్యా, అచ్చుకోలభాస్కర్ రావు, తొండపివెంకయ్య, గోపిదేశి శివ, మద్ది గురునాథం, గోపిదేశి గంగాధర్, అరె మల్లికార్జున్ రావు, నామ్ పల్లి రమేష్, సీతారామిరెడ్డి, మారెళ్ళ అప్పారావు, కందిమళ్ళ రాయుడు, కొండా శ్రీను, మండవవెంకట్రావు, ఒంటిపులి వెంకట్, నరవర్యబాలాజీ సింగ్, కుప్పాల శ్రీనివాసరావు, మేకపోతుల బొల్లయ్య, గుమ్మా ప్రసాద్, జవ్వాజి బుచ్చిబాబు, షేక్ బాజీ, షేక్ అల్లా బాక్షు, షేక్ జానీ(సుభాని నగర్ యూత్), అమరా మణి,తాళ్లూరి భార్గవ్, షేక్ రఫీ, షేక్ కరిముల్లా (జి.సియూత్), షేక్ మాలిక్, వేల్పూరి రమేష్, షేక్ హజరత్ వలి, యం. యస్ యస్ గుప్తా, షేక్ సుభాని (మటన్), ఏ.మాదవ, ఏలూరి తిరుపతయ్య, తిరుమల శెట్టి శ్రీనివాస రావు, షేక్ రఫీ( మాజీ 14వార్డు అధ్యక్షులు ),షేక్ భారీ సైదా, షేక్ ముజఫర్, షేక్ నాగూర్, ఏలూరి నాగేశ్వర రావు, తన్నీరు పుల్లారావు, యన్ యం.ఉమర్, మిద్దెలపూర్ణసింగ్, అద్దంకి ఉదయ్ శంకర్, తదితరులు ఉన్నారు.

## వాయుగుండంగా బలహీనపడిన జవాద్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రమంతా పొడి వాతావరణం ఉంటుందని తెలిపింది. రాష్ట్రంపై ఇక జవాద్ ప్రభావం ఉండదని పేర్కొంది. వచ్చే పదిరోజులు రాష్ట్రంలో సాధారణ వాతావరణమే ఉంటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈశాన్య గాలుల ప్రభావంతో ఈ నెల 8, 9 తేదీల్లో రాయలసీమలో ఒకటి రెండు చోట్ల తేలికపాటి వానలు కురిసే సూచనలున్నాయని చెప్పారు. చలి తీవ్రత పెరగనుందని, రాత్రి సమయంలో శీతల గాలుల ప్రభావం ఉంటుందని వెల్లడించారు.

కూలిన ఆర్కే బీచ్ వద్ద చిల్డ్రన్ పార్కు గోడ

140 బోట్లు, మత్స్యకారులు సురక్షితం

తుపాను బలహీనపడటంతో అధికారులు, మత్స్యకారులు ఊపిరి పీల్చుకున్నారు. సుమారు 140 మరబోట్లు పారదీప్, గంజాంలో చిక్కుకుపోవడంతో మత్స్యకారుల్లో తీవ్రమైన ఆందోళన నెలకొంది. కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు తదితరులు ఒడిశా అధికారులు, పోర్టు అధికారులను సంప్రదించారు. దీంతో 140 బోట్లకు పారదీప్, గంజాంలలో ఆశ్రయం కల్పించారని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు తెలిపారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని మత్స్యకారులకు అందించి మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు ఎంతో సహకారం అందించారని విశాఖ డాల్ఫిన్ బోటు సంఘం అధ్యక్షుడు చోడిపల్లి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మరోవైపు ఆదివారం అర్ధరాత్రి ఎగసిపడిన అలలతో సముద్రం దూసుకొచ్చింది. అలల దాటికి విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ వద్ద చిల్డ్రన్స్ పార్కు గోడ కూలిపోయింది. దీంతో సుమారు రూ.1.5 కోట్ల నష్టం వాటిల్లిందని జీవీఎంసీ అధికారులు చెప్పారు. ప్రస్తుతం ఆర్కే బీచ్ నుంచి గోకుల్ పార్క్ వరకు ప్రవేశాన్ని నిషేధించారు.

200 ఏళ్లలో ఇలా సాగిన తుపాను లేదు

జవాద్ తుపాను ప్రయాణం భిన్నంగా సాగింది. దక్షిణ చైనా సముద్రంలో మొదలైన దీని ప్రయాణం.. పశ్చిమ బెంగాల్ వైపు సుదీర్ఘంగా సాగింది. పైగా సముద్రంలోనే పూర్తిగా బలహీనపడుతోంది. ఇలా సుదీర్ఘ ప్రయాణం చేసి.. తీరం దాటకుండానే బలహీనపడిన తుపాను గడిచిన 200 ఏళ్లలో లేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

## మధుమేహం పట్ల అప్రమత్తం అవసరం




ఉండి, డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : సమాజంలో మధుమేహ వ్యాధి బాధితులసంఖ్య పెరుగుతూనే ఉందని దీనిపట్ల అప్రమత్తత అవసరమని ఉండి మండల అధ్యక్షులు ఇందుకూరి శ్రీహరినారాయణ రాజు (హరిబాబు )అన్నారు. ఆదివారం ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కూనపరాజు సీతమ్మ అప్పలరాజు లయన్స్ ఆడిటోరియంలో నిర్వహించిన మధుమేహ వ్యాధిపట్ల అవగాహన సదస్సు మరియు ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలవారికి ఇటువంటి వైద్యశిబిరాలు చాలా ఉపయోగకరమని అన్నారు. క్లబ్ సేవా కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాగిత మహంకాళి, గాదిరాజు రంగరాజులు మాట్లాడుతూ కరోనా నిబంధనలు అనుసరించి వైద్య శిబిరం నిర్వహించామని మరికొన్ని గ్రామాలలో కూడా వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. డాక్టర్ స్వామి మాట్లాడుతూ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లాలో మధుమేహ వ్యాధి గ్రహస్తులు సంఖ్య పెరుగుతూనే ఉందని వయస్సుతో సంబంధంలేకుండా చాలామందికి వ్యాధి వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి నియంత్రణకు తగిన జాగ్రత్తలు పాటించాలని క్లబ్ కు తనసహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి భూపతిరాజు హరినాథ్ రాజు, బొండాడ సూర్య బ్రహ్మానందం, రుద్రరాజు నరసరాజు, కలిదిండి సీతారామరాజు, గాదిరాజు వెంకటేశ్వరరాజు, టెక్నీషియన్ కె. వి. మదన్ పాత్రుడు పాల్గొన్నారు. సుమారు 120 మందికి మధుమేహ పరీక్షలు జరిపారు. అనంతరం వైద్యసేవలు అందించిన డాక్టర్ స్వామిని ఎంపీపీ చేతులమీదుగా క్లబ్ కార్యవర్గం సత్కరించారు.

## వరి పంట కోతలను ప్రారంభించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్

**పోతురాజు లకు ప్రత్యేక పూజలు నిర్వహణ**



నందిగామ డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి:పట్ట ణశివారు అనాసాగరంలో మార్గశిర మాసం ప్రారంభ సందర్భంగా నిర్వహించే వరి కోత లను ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ఆదివారం ప్రారంభిం చా రు ,ముందుగా అనాసాగరం శివారు పంట పొలాల్లోని పోతురాజు లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ రైతు సుభిక్షంగా ఉంటే నే రాష్ట్రం బాగుంటుందని తెలి పారు ,రైతులకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉం టుందని తెలిపారు ,రైతుల సంక్షేమం –అభివృద్ధి కో సం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథ కాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నా రన్నారు. అనంతరం ఎమ్మెల్సీని రైతులు ఘనంగా స త్కరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ,రైతు కమిటీ సభ్యులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేవినేని శ్రీమన్నారాయణ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించినమాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య,కేశినేని నాని



కంచికచర్ల,4 డిసెంబర్ ప్రజాపాలనప్రతినిధి:టీడీపీ సీ నియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహే శ్వర రావు తండ్రి దేవినేని శ్రీమన్నారాయణ చిత్రపటానికి పూలమాలవేసి విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) నివాళులు అర్పించారు. శని వారం నాడు కంచికచర్ల వారి స్వగృహంలో స్థానిక మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యతో కలిసి దేవినేని ఉమామహేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆనంతరం మాట్లాడుతూ శ్రీమన్నా రాయణ మృతిచెందడం చాలా బాధాకరమన్నారు. గత నెల రోజుల నుండి ఆసుపత్రిలో చికిత్స పొందు తు గురువారం రాత్రి మరణించారని తెలిపారు. దేవినేనికుటుంబసభ్యులకుదేవినేనిఉమామహేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో తెదేపా నేతలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వానిది రాక్షస పాలన



నరసాపురం, డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలంలోని లిఖితపూడి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెదేపా ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి చేస్తున్న అక్రమాలు, అధికార దుర్వినియోగం, మహిళల పట్ల చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 14 మరియు 15 వ ఆర్థిక సంఘంలో పంచాయతీలకు చెందిన నిధులను దారిమళ్లించి సంక్షేమ పథకాల పేరుతో విచ్చలవిడిగా ఖర్చుచేసారని డ్వాక్రా మహిళలు ఎంతో కష్టించి దాచుకున్న అభయహస్తం పథకంలోని 2 వేల కోట్ల రూపాయలను వారికి తెలియకుండా దారి మళ్లించి డ్వాక్రా మహిళలను మోసంచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలను నడిరోడ్డుపై నిలబెట్టారని ఆయన విమర్శించారు. వైసిపి ప్రభుత్వం రెండున్నర ఏళ్ల పాలనలో మూడున్నరలక్షల కోట్ల అప్పులతో రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ రాక్షస పాలనను ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వాతాడి ఉమా, ఉపాధ్యక్షుడు నక్కా ఆనందబాబు, ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ, రాయుడు శ్రీరాములు, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు సంధి నరసింహారావు, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు ముస్కుడి రవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కడిమి ప్రవీణ్ కుమార్, మెరుగు మువ్వల రాంప్రసాద్, చిలుకూరి శ్రీనివాస్, పితాని కొండ, శీలబోయిన ప్రసాద్, అడబాల నాగేశ్వరరావు, సత్తి ఉమా రెడ్డి, మంతెన రామరాజు, గుల్లంకి చంద్రరావుతదితరులు పాల్గొన్నారు.

## 80మందిపేదలకు రగ్గులు పంపిణీ



నందిగామడిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి:కీర్తిశే షు లు తొర్లికొండ నాగచైతన్య 6 వ వర్ధంతి నీ పుర స్క రించుకొని స్థానిక శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం( రామాలయం )నందు ఆదివారం సత్య ది వ్యాంగులు మరియు నిరుపేదలు షుమారు 80 మం దికి ఉచితంగా రగ్గులు పంపిణీ చెయ్యటం జరిగి నది. ఈ కార్యక్రమంలో తొర్లికొండ వెంకటరావు, తొర్లి కొండ సీతారామయ్య ,కుంచం లక్ష్మీనారాయణ, మారం స త్యనారాయణ,కొప్పు సాయి బాబు, పెద్ద మల్ల వీర బాబు ,నరేష్ షేక్ బాజీ తదితరులు పాల్గొ న్నారు.

## అమరావతి రాజధాని రైతులకు మండల టిడిపి నాయకులు మద్దతు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావంగా చిలకలూరిపేట మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన్ ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు, పలువురు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయస్థానం టు దేవస్థానం వరకు వరకు రైతులు తలపెట్టిన ఈ పాదయాత్ర విజయవంతంగా పూర్తి కావాలని కోరుతూ మా వంతుగా వారికి సంఘీభావం తెలుపుతూన్నామని వారు పేర్కొన్నారు. రాజధాని రైతులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాదయాత్ర కొనసాగిస్తున్నారని, వారు చేస్తున్న కృషికి రాష్ట్ర ప్రజలందరూ గర్వ పడాలని వారు ఆకాంక్షించారు. రాజధాని అమరావతి రెతులకు సుమారు 1.50వేలు ఆర్థి సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి శ్రీనివాసరావు కొత్తపల్లి వాసు, తోట వాసు, కొత్తపల్లి నాగేశ్వరరావు, జవ్వాజి శ్రీను, ఇన్నమూరి రమేష్ (రాము)తో పాటు రమేష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చలో చెరుకుపల్లి కార్యక్రమని విజయవంతం చేసిన "పేట"జన సేన పార్టీ నాయకులు



చిలకలూరిపేట(ప్రజాపాలన ప్రతినిధి )చలో చెరుకుపల్లి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకు చిలకలూరిపేట నియోజకవర్గం నుండి 20 కార్లతో చెరుకుపల్లి వెళ్ళటం జరుగుతుందని జిల్లా కార్యదర్శి తోట రాజా రమేష్అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాదెండ్ల మనోహర్ రావడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో వైయస్సార్సీపి ప్రభుత్వంలో ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని, రానున్న కాలంలో జనసేన పార్టీ కి ఓట్లు వేసి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేయాలనే ఆలోచన లో ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరుణ్ కుమార్ ఆర్ ఎమ్ ఎల్ సీ గా ఎన్నికైనందుకు సత్యమ్మ అమ్మవారి గుడి వరకుపాదయాత్ర



నందిగామ డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి:కృష్ణా జిల్లా నుండి స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా డాక్ట ర్ మొండితోక అరుణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నందిగామ నగర పంచాయతీ చైర్మన్ మండవ వరలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి అంబారుపేట సత్యమ్మ అమ్మవారి దేవాల యం వరకు నిర్వహిస్తున్న పాదయాత్రను శాసనస భ్యుడు మొండితోక జగన్ మోహన్ రావు జెండా ఊ పి ప్రారంభించారు. ఈ పాదయాత్రలో భాగంగాముం దుగా పార్టీ కార్యాలయంలో మహానేత వైయస్ రాజ శేఖర్ రెడ్డి చిత్రపటానికి శాసనసభ్యుడు పూ లమాల లు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్

మొగల్తూరు, డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు.మొగల్తూరు మండలం కుక్కలవారితోట సచివాలయ ప్రాంగణంలో ఆదివారం ప్రభుత్వంద్వారా సబ్సిడీపొందిన పవర్ టిల్లర్లను రైతులకు శాసనసభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల దోపిడీలు లేకుండా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుందని ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని ఈ క్రాప్ బుకింగ్ ద్వారా రైతులందరూ నమోదు కావడంవలన పనులు సులభంగా వేగవంతంగా జరుగుతున్నాయనిఅన్నారు. గతంలో లేని విధంగా రైతులకు ప్రోత్సాహకంగా సబ్సిడీద్వారా రైతులకు పరికరాలు, యంత్రాలు, పనిముట్లు అందజేస్తున్నామని నియోజకవర్గంలో సుమారు 50 లక్షల రూపాయల నిధులతో పవర్ టిల్లర్లను రైతులకు అందజేస్తున్నామని మొగల్తూరు మండలంలో 7 పవర్ టిల్లర్లు అందజేశామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని 10 శాతం రైతుచెల్లిస్తే 40 శాతం ప్రభుత్వం చెల్లిస్తుందని మిగిలిన 50 శాతం బ్యాంకు లింకేజీ ద్వారా రైతులకు ఇబ్బందిలేకుండా చెల్లించడం జరుగుతుందని శాసనసభ్యులు వివరించారు. కోత మిషన్లు, ట్రాక్టర్లు తదితర వ్యవసాయేతర పరికరాలు ప్రభుత్వంద్వారా అందజేస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా భూసార పరీక్షలు జరిపి అనువైన పంటలు సూచించడం జరుగుతుందని పొలంబడి కార్యక్రమం ద్వారా వ్యవసాయ ఆధునిక ఉత్పత్తులు, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం, నూతన సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ మెలకువలు అందించేందుకు రైతులను చైతన్య పరిచేందుకు ఉపయోగపడుతుందని శాసనసభ్యులు తెలిపారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు దగ్గరలో ఉన్న రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం మొగల్తూరు మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదలైన రూ.1 లక్ష 30 వేల రూపాయల విలువగల చెక్కులను శాసనసభ్యులు స్వయంగా లబ్ధిదారుల ఇంటికివెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్, జడ్పీటీసీ తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, మండల అధ్యక్షులు కర్రి ఏసు, కుక్కల కృష్ణమోహన్, పడవల సత్యనారాయణ, కడలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత గృహహక్కు పథకం పేరుతో పాత కాలనీలకు డబ్బులు వసూలు చేయడం దారుణం: ఎస్.మల్లి




కావలి డిశంబర్ 5ప్రజాపాలన ప్రతినిధి :గతంలో 1983 నుంచి ఇచ్చిన ఇళ్ళ స్థలాలకు జగనన్న శాశ్వత గృహహక్కు పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ పేరుతో పేద ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయటం దారుణమని దళిత సంఘర్షణ జిల్లా అద్యక్షుడు ఎస్ మల్లి ఆరోపించారు.ఆదివారం జర్నలిస్ట్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ గతంలో అనేక మంది ముఖ్యమంత్రులు ఇచ్చిన ఇళ్ల స్ధలాలను కలానీలు కట్టుకుని ఇన్ని సంవత్సరాలు జీవిస్తుంటే మరలా రిజిస్ట్రేషన్ పేరుతో మరొక పట్టా ఇస్తామని మున్సిపాలిటీలలో 15 వేలు, గ్రామీణ ప్రాంతాలలో 10 వేలు , కార్పొరేషన్ పరిధిలో 20 వేలు కట్టించుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే ప్రజలు కరోనా వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోగా మరలా ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఎదుర్కుంటూ జీవనం కొనసాగించటమే కష్టంగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ వాలంటరీల ద్వారా ,సచివాలయ సిబ్బంది ద్వారా అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని దయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డి వచ్చాక ఒక్క ఇల్లు కూడా కట్టించకుండా ఎప్పుడో 1983 నుంచి రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాల సహకారంతో ప్రభత్వం అనేకమంది కలానీలు ఏర్పాటు చేసుకుంటే ఆ ఇళ్లకు ఇప్పుడు కొత్త పథకం పేరుతో డబ్బు లు కట్టమనటం బడుగు ,బలహీన వర్గాలను ఆర్ధికంగా అణగదొక్కడమే అని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఏదైనా ప్రభుత్వం సాయం చేయదలచుకుంటే నామినల్ రేటు ప్రకారం 500 కట్టించుకుని వేల కోట్ల రూపాయలు పేద ప్రజల నుండి పిండుకునే ఈ పథకాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే మ్నొండితోక జగన్ మోహన్ రావు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



నందిగామ డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక వేలంగిణి మాత చర్చి నందు సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జగన్ ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగాకృష్ణా జిల్లా నుండి స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికైన డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కిచర్చిలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా క అరుణ్ కుమార్ మాట్లాడుతూ దేవుని కృప ,ప్రజల అందరి ఆశీస్సులతో ఈ స్థాయికి వచ్చామని ,తమపై ఆదరాభిమానాలు చూపిస్తున్న ప్రజలందరికీ ఎప్పటికి రుణపడి ఉంటామని తెలిపా రు ,అదేవిధంగా నందిగామలో తాము విజయం సా ధించాలని ,ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నిక అవ్వాలని నిత్యం ఎంతోమంది ప్రార్థనలు నిర్వహించేవారని ,వారందరి ప్రార్థనల ఫలితంగా దే వుడి దయతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సా ధించిందని తెలిపారు ,బడుగు బలహీన వర్గాల ప్రజ ల అభివృద్ధి- సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు.ముందుగా సెమి క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చిన్నారులతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చే సిన కేకు కట్ చేశారు ,ఈ కార్యక్రమంలో నగర పం చా యతీ చైర్మన్ మండవ వరలక్ష్మి ,ఎంపీపీ సుందర మ్మ, పాస్టర్ కమతం మరియదాస్ ,చింతకుంట ప్ర సాదు ,ఆనంద్ ,కో ఆప్షన్ సభ్యులు దాసుగారు ,పిల్లి జయరాజు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## 34వ వార్డు కౌన్సిలర్ కోటా నాయక్ కు రాష్ట్ర స్థాయి కీలక పదవి... ఎమ్మెల్యే నుండి నియామక పత్రం అందుకున్న కోటా నాయక్



చిలకలూరిపేట :(ప్రజాపాలన ప్రతినిధి)పట్టణానికి చెందిన 34 వార్డు కౌన్సిలర్ వడితే కోటా నాయక్ కు రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవి లభించింది. రాష్ట్రస్థాయి 15 వ ఫైనాన్సు నిధులకు సంబంధించి ప్రాథమిక వైద్యం, మరియు కుటుంబ సంక్షేమానికి సంబంధించి మరియు ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్స్ ను పటిష్టం చేయడం నిధుల కేటాయింపు ఈ శాఖకు సంబంధించి స్టేట్ లెవెల్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రాష్ట్రస్థాయి పదవి కి సంబంధించిన నియామక పత్రాన్ని ఎమ్మెల్యే విడుదల రజిని చేతులమీదుగా కౌన్సిలర్ కోట నాయక్ అందుకున్నారు. ఈ కమిటీకి చైర్మన్ ప్రభుత్వ చీఫ్ కార్యదర్శి చైర్మన్ ఉంటారు. కమిటీలో మండల అర్బన్ నుంచి ఐదుగురిని రాష్ట్ర లెవెల్ మెంబర్లు గా ప్రభుత్వం నియమించింది. రాష్ట్రస్థాయిలో మున్సిపల్ కౌన్సిలర్ నుంచి చిలకలూరిపేట కు చెందిన వడితే కోట నాయక్ ను, అలానే కర్నూలు జిల్లాకు చెందిన ఒక సర్పంచి, విశాఖపట్నం చెందిన ఒక కార్పొరేటర్, కడప జిల్లా నుండి ఎం పి టి సి, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన జడ్పిటిసి లు ఈ యొక్క కమిటీలోసభ్యులు గా ఉంటారు. రాష్ట్రవ్యాప్తంగా 15 ఫైనాన్స్ నిధులు ప్రాథమిక వైద్యం, కుటుంబ సంక్షేమం పటిష్టం చేయడానికి ఈ కమిటీ రాష్ట్ర స్థాయిలో సమావేశం నిర్వహించి నిధులు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. ఈ పదవి ఇప్పటినుండి 2026 వరకు ఐదు సంవత్సరాలు ఉంటుంది. ప్రాథమిక వైద్య రంగానికి నిధులు కేటాయింపు కుటుంబ సంక్షేమాన్ని పటిష్ట పరిచే రాష్ట్రస్థాయి రావటానికి సహకరించిన ఎమ్మెల్యే విడుదల రజిని, వైఎస్ఆర్సిపి నాయకులు విడుదల గోపి కు కృతజ్ఞతగా ఉంటానని వడితే కోటా నాయక్ తెలియజేశారు..

## చదువుతోనే ఉన్నత భవిష్యత్తు: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం, డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : చదువు అన్ని విధాలుగా కుటుంబాన్ని అభివృద్ధిలోకి తీసుకువస్తుందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 20వ వార్డులోని సామాన్య కుటుంబానికి చెందిన ఎండి ఫైజుద్దీన్ ఎంబిబిఎస్ లో సీటు సాధించాడు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఆదివారం ఫైజుద్దీన్ ఇంటికి స్వయంగావెళ్లి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకీ పేదరికం అడ్డుకారాదనే లక్ష్యంతో నాడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, నేడు ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత విద్యవైపు ప్రోత్సహించాలని తమ ఆర్థిక ఇబ్బందులను పక్కనపెట్టి వారిని బాగా చదివించుకోవాలని ఆయన సూచించారు. చదువు విషయంలో ముఖ్యమంత్రి జగన్ ఎక్కడ రాజీ పడడంలేదని నాడు నేడు పథకంలో దశలవారీగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కు దీటుగా అన్ని మౌలిక వసతులతో తీర్చిదిద్దుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో మొదటిదశలో సుమారు 11 కోట్ల నిధులతో నాడు-నేడు పథకంలో పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందని ఉన్నత విద్య పేరుతో ఇంజనీరింగ్ కాలేజీలు అధిక ఫీజులను వసూలు చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫీజులను నియంత్రించడంతో పాటు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని అమలుచేస్తున్నారని అన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతిదీవెన వంటి పథకాలను కేవలం విద్యార్థుల భవిష్యత్తు కోసమే అమలు చేస్తున్నారని ప్రతి విద్యార్థి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులతో భవిష్యత్తును బంగారుబాటగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ఎం బి బి ఎస్ లో సీటు దక్కించుకున్న ఫైజుద్దీన్ భవిష్యత్తులో వైద్యపరంగా ప్రజలకు సేవలు అందించి మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ సంఘం నాయకులు షేక్ రబ్బాని, పార్టీ నేతలు కోడే యుగంధర్ తోట భోగయ్య పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకుఘననివాళి



జగ్గయ్యపేట డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి: పట్ట ణములోని అప్సర థియేటర్ రోడ్డు నందు మన ఆర్య వైశ్య ముద్దుబిడ్డ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రివర్యులు మరియు తమిళనాడు మాజీ గవర్న ర్ శ్రీ కొణిజేటి రోశయ్య అకాల మరణము నకు చింతి స్తూ. వారి చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళి అర్పించి అనంతరం రెండు నిమిషములు మౌనం పా టించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవం తుని ప్రార్థించడం జరిగింది..ఆర్యవైశ్య చైతన్య పోరా ట సమితి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు చారుగుండ్ల వెంక ట లక్ష్మీనారాయణ (కొండ) ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్ర గారు,ఆంధ్రప్రదేశ్ ఆ ర్యవైశ్య రాష్ట్ర ఐటి వింగ్ అధ్యక్షులు చక్కా సూర్య ప్ర కాష్ గుప్తా (నాని) , ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ వ ర్తక వాణిజ్య కమిటీ చైర్మన్ కొత్తా పురుషోత్తం మరి యు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం



పెనుగంచిప్రోలుడిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి:పెనుగంచిప్రోలు మండలం పరిధిలోఅనిగండ్లపాడు గ్రామం లోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి (శివాలయం) లో కార్తీకమాస ముగింపు పూజలు ,స్వామివారికి విశేష(అర్ధనారీశ్వరుడు) అలంకర ణం ,గ్రామంలోని మహిళామణులు కుంకుమార్చన కార్య క్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తిరు మల తిరుపతి దేవస్థానం వారు కుంకుమార్చన లో పాల్గొ న్నమహిళలకుస్వామివారిరూపు,కంకణం,కుంకుమ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో తిరుమల తిరుప తి దేవస్థానం రాష్ట్ర,జిల్లా మరియు మండల క మిటీ సభ్యులు, శివాలయం చైర్మన్ ఖమ్మంపాటి. శ్రీని వాస రావు (బుజ్జి), దేవాలయ అర్చకులు గుడిమె ట్ల. అఖి ల్ శర్మ భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగాతిరుమలగిరి వెంకటేశ్వరస్వామి నవరత్నాల కార్యక్రమం

జగ్గయ్యపేట డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి:స్వ యంభూ వాల్మీకోద్భవ శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రం తి రుమలగిరి,నామాల స్వామి దేవాలయం లో నవర త్నాల కార్యక్రమం నకు శ్రీ కారం,కలియుగ ప్రత్యక్ష దై వం తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానం నం దు,అభివృద్ధి పథకాలకు అంకురార్పణ చేసిన దేవాల య నూతన పాలక వర్గ చైర్మన్ పసుపులేటి రాధా సు బ్రహ్మణ్యేశ్వర రావు, “తిరుమలగిరి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ కు జగ్గయ్యపేట వాస్తవ్యులు నారసాని నారా యణ, దుట్టా దుర్గా వర ప్రసాద్ , అల్లి లక్ష్మి కిశోర్ వి తరణ తో తిరుమల ‘గిరి’ప్రదక్షిణ మార్గం లో జె సి బి తో పనులు ప్రారంభం”,తిరుమలగిరి ప్రదక్షిణ తో భ క్తులకు శత కోటి లాభాలు జరుగుతాయని అంటున్న దేవాలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణ మాచార్యులు,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన నవ రత్నాలు,మన బడి నాడు, నేడు కార్యక్రమాలు ఆదర్శం గాతీసుకోని..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవిప్ శ్రీ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మన గుడి నాడు నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టా రు ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యేశ్వర రావు,అందులో భాగంగా తిరుమల ‘గిరి’ ప్రదక్షిణ కార్యక్రమం నకు దే వాలయ పవిత్రోత్సవం నాడు పనులు ప్రారంభిం చా రు,ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహనాధి కారి ఎన్ ఎమ్ చక్రధర రావు తిరుమల కొండ చుట్టూ ప్రదక్షిణ మార్గం పనులకు ఆకురార్పణ చేశారు,ఈ కా ర్యక్రమం లో దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పన్నం గంటి శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గున్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju, Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 06, డిసెంబరు 2021

# ధనిక రాష్ట్రంలో ఆర్‌టిసి డిపోల మూసివేత ?

తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని, ప్రజల ప్రయోజనాల కోసం ఎంతైనా ఖర్చు చేయడం తమ ప్రభుత్వ అభిమతమని రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా ప్రభుత్వ పెద్దలు పదేపదే చెప్తూ వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెడ్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా ఉంటున్నాయని, అనేక బహుమతులు అందుకుంటున్నట్లు కూడా ప్రకటిస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరంలో రూ.లక్ష కోట్లతో బడ్జెట్ పెడితే 2021-22 సంవత్సరానికి తమ బడ్జెట్ రూ.2 లక్షల 30 వేల పైబడి పెట్టామని చెప్పారు. అంతటితో ఆగని ముఖ్యమంత్రి రాబోయే నాలుగేళ్లలో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ రూ.5 లక్షల కోట్లకు చేరుతుందని ప్రకటించారు (ఇది రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించడమే అనుకోండి). ఇంతటి అభివృద్ధి చెందిన రాష్ట్రంలో ఆర్‌టిసి డిపోలను ఎందుకు మూసివేస్తున్నారు? హైదరాబాద్ నగరంలో ఇంతకుముందే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 1000 బస్సులు తగ్గించి, ఇప్పుడు మరో 800 బస్సుల వరకు తగ్గించేందుకు ఎందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు? తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంఖ్య తగ్గుతోందా? 2019లో జరిగిన సమ్మె ముగిసిన అనంతరం ప్రభుత్వం జరిపిన ఆర్‌టిసి కార్మికుల సమావేశంలో తానే ఆర్‌టిసి కి అంబాసిడర్‌గా ఉండి అభివృద్ధిలోకి తీసుకొచ్చి, అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని చెప్పిన మాటలకు అర్థం ఇదేనా? మన పొరుగు రాష్ట్రం లోని బెంగళూరు నగరంలో 6500 బస్సులు నడుస్తూ 2025 నాటికి 12,500 బస్సులకు విస్తరించాలని ప్లాన్ చేస్తుంటే తెలంగాణ ప్రజలకు, అందునా హైదరాబాద్ నగర ప్రజలకు ఆర్‌టిసి బస్సులు అందుబాటులో లేకుండా చేయడం రాష్ట్ర పురోగమనమా? తిరోగమనమా? ప్రభుత్వ పెద్దలు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వం ఇస్తున్న అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణలో 12,765 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీ హోదా పొందలేని గ్రామాలతో కలిపి 20,765 వరకు ఉంటాయి. 2014లో 3,50,03,674 (3.50 కోట్లు) జనాభా వుంది. యుఎన్ వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్టస్ ప్రకారం నేడు 4 కోట్లకు చేరింది. సుమారు 90 లక్షల కుటుంబాలు ఉంటాయి. ఆ జనాభాలో 2.14 కోట్ల మంది గ్రామీణ జనాభా అయితే, 1.36 కోట్ల మంది నగరాలలో నివాసముంటున్నారు (61 శాతం - 39 శాతం). ఆర్‌టిసి ఇస్తున్న లెక్కల ప్రకారం ప్రస్తుతం 9377 గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించినట్లు చెప్తున్నారు. అంటే ఇప్పటికీ బస్ సౌకర్యం నోచుకోని గ్రామ పంచాయతీలే 3388 ఉన్నట్లు. పంచాయతీ అర్హత పొందని గ్రామాలను కూడా కలిపి లెక్క వేస్తే 11,388 గ్రామాలకు బస్సు సౌకర్యం లేనట్లే భావించాలి. స్వాతంత్ర్యం రాకముందు నుండి ప్రజా రవాణా వ్యవస్థ కలిగి ఉన్న తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం సిద్ధించిన 75 ఏళ్ల తర్వాత కూడా బస్ సౌకర్యం లేకపోవడం కంటే మరో దారుణం ఇంకేమీ ఉండదు. హైదరాబాద్ నగరంలో 2015లో 87 లక్షల మంది ప్రజలు నివసిస్తుంటే, 2020 నాటికి ఆ సంఖ్య 1.2 కోట్లకు చేరింది. 2025 నాటికి 1.14 కోట్లు, 2035 నాటికి 1.5 కోట్లకు చేరుతుందని అంచనా (యు.ఎన్ యునైటెడ్ పాపులేషన్ లెక్కల ప్రకారం). 2000లో 170 చదరపు కిలో మీటర్ల వైశాల్యంతో ఉంటే, 2011 లెక్కల ప్రకారం 650 చదరపు కిలో మీటర్లకు చేరింది. 2020లో 7257 చదరపు కి.మీ విస్తరించింది (యు.ఎన్ వరల్డ్ పాపులేషన్). దేశంలోని నగరాలలో ఆరవది గాను, ప్రపంచంలో ముప్పై నాల్గవది గాను ఉన్న నగరం హైదరాబాద్. విద్యా, ఉద్యోగ, వ్యాపార రంగాలు నగరంలో వేగంగా అభివద్ధి చెందుతున్నాయి. ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది హైదరాబాద్‌కు వలస వస్తున్నారు. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి లక్ష జనాభాకి కనీసం 50 నుండి 120 బస్సులు ఉండాలి (అర్బన్ బస్ టూల్‌కిట్). ఆ లెక్కన మన నగరంలో 5000 నుండి 12,000 బస్సులు నడపాలి. కానీ 2019లో ఉన్న 3700 బస్సుల్లో 1000 తగ్గించింది. చాలక ఇప్పుడు మరో 800 తగ్గిస్తున్నారు. అంటే లక్ష జనాభాకి కేవలం 19 బస్‌లు మాత్రమే ఉంటాయి. దీనర్థం ప్రజల ప్రయాణ భారాన్ని వారికి వదిలి వేయడమే. ఇది సమర్థనీయం కాదు.ఆర్‌టిసి డిపోల మూసివేత వెనుక పెద్ద ప్రణాళిక ఉన్నట్లే భావించాల్సి వస్తున్నది. తన కాళ్ళపై తాను నిలబడలేకపోతే మూసివేస్తామని చెప్పి, 63 సంవత్సరాల కార్మికుల శ్రమతో, ప్రజల సహకారంతో సంపాదించుకొన్న రూ.75,000 కోట్ల ఆస్తులను (ఛైర్మన్ గారే ప్రకటించారు) ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేశారా? అని భావించాల్సి వస్తున్నది. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉంటే తక్షణమే విరమించుకోవాలి. ఆర్‌టిసి విస్తరణకు అవసరమైన నిధులు సమకూర్చి సహకారం అందించాలి. అలా ప్రభుత్వం వ్యవహరించేలా ప్రజలు, వారికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీలు ఒత్తిడి తీసుకొని రావాలి. సంవత్సర కాలంగా రైతులు చేస్తున్న ఆందోళన మార్గదర్శకంలో ఆ పోరాటం ఉండాలి. ఆర్‌టిసి ని కాపాడుకోవాలి.

# 'పరిషత్' పోరు ముగిశాక విస్తరణ

బెంగళూరు: రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కేంద్రం పెద్దలు నిఘా పెట్టారు. మరో ఏడాదిన్నర కాలంలో ఎన్నికలు వస్తున్న తరుణంలో ఆచితూచి వ్యవహరించాలని భావిస్తున్నారు. యడియూరప్పను మార్పు చేశాక పార్టీని మరింత పటిష్టం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రమంత్రుల పనితీరుపై రహస్య సర్వేలు జరిగినట్టు తెలుస్తోంది. మంత్రులుగా కొనసాగుతూ ఎటూ ఉపయోగం లేని కొందరిని తప్పించేందుకు ప్రణాళిక సిద్ధమైనట్టు సమాచారం. ఈనెల 10న పరిషత్ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేకించి యడియూరప్ప సీఎం పదవికి దూరమయ్యాక పార్టీలో ఎటువంటి ప్రగతి కనిపించడం లేదని అధిష్ఠానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. దీంతో యడియూరప్ప కుమారుడు విజయేంద్రకు కేబినెట్‌లో చేర్చుకునే ఆలోచన ఉన్నట్టు సమాచారం. యడియూరప్ప ద్వారా ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునేందుకు ఇదే సమయమని చివరిక్షణంలో ఏం చేసినా ప్రజలు విశ్వసించరని పార్టీ పెద్దల అభిప్రాయంగా ఉన్నట్టు సమాచారం. బసవరాజ్ బొమ్మై ముఖ్యమంత్రిగా నాలుగు నెలలు పూర్తి చేశారు. ఇప్పటికే మంత్రుల పనితీరుపై జరిపిన సర్వేలో 6-8 మందిపై వేటుపడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. యడియూరప్పకు బద్ధ శత్రువులాగా వ్యవహరించిన ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్ పరిషత్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో మార్పులు ఉంటాయన్నారు. విస్తరణ ఖరారైందనే తీరులో వ్యాఖ్యానించారు. ఇక శనివారం దావణగెరెలో మాజీ సీఎం యడియూరప్ప కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆనెగోడలో మీడియాతో మాట్లాడుతూ త్వరలోనే విస్తరణ జరుగుతుందని తనకు అనిపిస్తోందన్నారు. మిగిలిన వివరాలు సీఎం చెబుతారంటూ దాటవేశారు. యడియూరప్పకు ఇప్పటికే అధిష్ఠానం నుంచి స్పష్టమైన సంకేతాలు ఉంటాయని తెలుస్తోంది.

# ప్రశాంత్ కిశోర్ పేరాశలు భగ్నం

అనేక వైవిధ్యాలతో, భిన్నత్వంతో, బహుళ పక్షాలతో కూడిన భారత రాజకీయాలలో పి.కె చిట్కాలకూ పరిమితులుంటాయి. ఆయా ఎన్నికల నాటి పరిస్థితులలో కాస్త మెరుగైన ప్రచార పద్ధతులను రాజకీయ వ్యూహాలను ఆయన చెప్పి వుండొచ్చు గాని వాస్తవ పరిస్థితులే మూల కారణం. పైగా బిజెపి కీ కాంగ్రెస్‌కూ ప్రాంతీయ పార్టీలకూ వాటి వాటి విధానాలు, సిద్ధాంతాలతో ప్రమేయం లేకుండా ప్రచారం, వ్యూహం చెప్పే మార్కెట్ మంత్రజాలం ప్రజాస్వామికమెలా అవుతుంది? దీర్ఘకాలంలో పెరిగిన పాలకవర్గ రాజకీయ పక్షాలు ఆయన సేవలను వినియోగించుకుంటాయి గాని మొత్తం ఆయనకే నాయకత్వం అప్పగించడానికి సిద్ధమవుతాయా? ఈ ప్రశ్నలన్నీ అటుంచి పరస్పర విరుద్ధ పక్షాలకు సేవలందించిన ఆయనను ఏ మేరకు విశ్వసించడమనే ప్రశ్న కూడా వెంటాడుతుంటుంది. ఎన్నికల వ్యూహకర్త లేదా మార్కెటింగ్ నిపుణుడు ప్రశాంత్ కిశోర్ (పి.కె) ఇటీవలి కాలంలో వరుసగా చేస్తున్న వ్యాఖ్యలు, విమర్శలు, విశ్లేషణలు వివాదాస్పదంగా మారుతున్నాయి. తాజాగా ఆయన కాంగ్రెస్ పైన, గాంధీ కుటుంబం పైన చేసిన ట్వీట్ల తర్వాత ఆ పార్టీ ఆయనపై తీవ్రంగానే దాడి చేస్తున్నది. మొన్న ఆగష్టు లోనే పి.కె కాంగ్రెస్‌లో చేరతాడని హడావుడి చూశాం. దాన్ని ఆయన ఖండించలేదు కూడా. ఆ తర్వాతనే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ తరపున ఆయన జాతీయ స్థాయిలో వివిధ ప్రతిపక్షాల ఇష్టాగోష్టి సమావేశాలు వెనక వుండి ఏర్పాటు చేయడం కూడా ఇంచుమించు ఈ దశ లోనే జరిగింది. అలాంటి వ్యక్తి ఒక్కసారిగా కాంగ్రెస్ అధిష్టానంపై వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యం కలిగించినా అనుకోని పరిణామమేమీ కాదు. ప్రతిపక్షంలో కాంగ్రెస్‌కు ముఖ్యపాత్ర వుంటుంది కాని 90 శాతం ఎన్నికలు ఓడిపోయిన కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్ష పాత్ర వహించాలనుకోవడం అవాస్తవికత అనీ, ఆ పార్టీకి ఒకరే నాయకులుగా వుండాలనడం దైవదత్తమైన హక్కేమీ కాదని ఆయన చేసిన వ్యాఖ్య లోతుపాతులు అర్థమవుతూనే వున్నాయి. ఇదే సమయంలో మమతా బెనర్జీ కూడా ఎన్‌సిపి అధినేత శరద్ పవార్‌తో సమావేశమై ఆయన సమక్షంలోనే యుపిఎ అసలు లేనే లేదని తీసిపారేయడం యాదృచ్ఛికం కాదు. దీన్ని పవార్ కూడా ఖండించలేదు.

**ఎప్పుడూ మోడీ ఘనతలే !**

ఈ మధ్యనే ముఖ్యమంత్రి హోదాలో ప్రధాని మోడీని కలుసుకున్న మమత ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ సోనియా గాంధీని కలుసుకోవడం రాజ్యాంగ విహిత కర్తవ్యమేమీ కాదని అపహాస్యం చేశారు. ప్రశాంత కిశోర్ మొన్నటి బెంగాల్ ఎన్నికలలో మమత గెలుపునకు మొత్తం బాధ్యత నెత్తిన వేసుకుని పని చేశాడనీ, పార్టీపై పెత్తనం కూడా ఆయనకే అప్పగించారని ఇక్కడ గుర్తు చేయాలి. కనుక వీరిద్దరి మాటలొకేలా వుండటం యాదృచ్ఛికం కాదు. కొద్ది రోజుల కిందట గోవా మాజీ ముఖ్యమంత్రి ఎల్. ఫెలిరో, మేఘాలయ మాజీ ముఖ్యమంత్రి ముకుల్ సంగ్మాతో కాంగ్రెస్ ఎంఎల్ఎలు పదకొండు మందిని తృణమూల్ వైపు తేవడంలో పి.కె ప్రధాన సూత్రధారి.




గోవాలో ఆయన ఆంతరంగిక సంభాషణ అంటూ మాట్లాడుతూ బిజెపి రాబోయే కొన్ని దశాబ్దాల పాటు దేశ రాజకీయాలలో ప్రధాన పాత్రధారిగా వుండబోతున్నదని అన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పోషించిన పాత్రను ఇప్పుడు బిజెపి చేజిక్కించుకుందని, ఈ దేశంలో ముప్పై శాతం ఓట్లు వచ్చినవారెవరైనా చక్రం తిప్పగలరని వాక్రుచ్చాడు. బెంగాల్ ఎన్నికల సమయంలో కూడా క్లబ్ హౌస్ సంభాషణలనే పేరిట పి.కె ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తుంచుకోవాలి. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి మమత ఒకే విధమైన జనాకర్షణ కలిగివున్నారని ఆయనన్నారు. మోడీని, బిజెపి ని సులభంగా ఓడించేస్తామని రాహుల్ గాంధీ అనుకుంటే పొరబాటేనని కూడా పి.కె వ్యాఖ్యానించారు. ఆ సమయంలో బిజెపి ఐ.టి విభాగం కన్వీనర్ అమిత్ మాలవీయ అత్యుత్సాహంతో ఈ మాటలు ప్రచారంలో పెట్టారు. చూడండి, బెంగాల్ ఎన్నికలు ఇంత దగ్గరలో వుండగా పి.కె నే ఇలా మాట్లాడాడని సోషల్ మీడియా అంతటా ఆ క్లిప్పింగులే గుప్పించాడు. కాంగ్రెస్ ఐ.టి విభాగం తరపున రోషన్ గుప్తా దీన్ని ఖండిస్తూ మరింత తీవ్రంగా విరుచుకుపడ్డాడు. బిజెపి రహస్య మోహం బయిట పడిందని తిట్టిపోశాడు. బెంగాల్ ఎన్నికల ఫలితాలు వస్తుండగానే తాను ఇకపైన వేరే పాత్ర లోకి మారిపోతున్నట్టు పి.కె మీడియాకు చెప్పారు. అదేంటంటే వివరించలేదు. ఆయన ఆధ్వర్యం లోని ఐప్యాక్ సంస్థ మొదట 2013లో మొదట గుజరాత్‌లో మోడీ తిరిగి అధికారానికి రావడానికి సహకరించారు. 2013 తర్వాత 'పౌర చౌరవ' అనే వేదిక ఏర్పాటు చేసి సాగించిన ప్రచారం మోడీ విజయానికి దోహదం చేసింది. 2014లో బిజెపికి పూర్తి మెజార్టీ వచ్చిన తర్వాత పి.కె ఐప్యాక్ ఏర్పాటు చేశారు. 2016లో పంజాబ్‌లో కాంగ్రెస్, బీహార్‌లో నితిష్ కుమార్ విజయాలకు దోహదం చేశారు. 2017లో యు.పి లో కాంగ్రెస్ ఆయన సేవలు వినియోగించుకోవడమే గాక సమాజ్‌వాది పార్టీతో పొత్తు పెట్టుకున్నా 450లో ఏడు స్థానాలు మాత్రమే తెచ్చుకోగలిగింది. ఒక దశలో బీహార్‌లో జెడియు లో చేరి బయిటకు వచ్చారు. 2019లో ఎ.పి లో వైసిపి కి, తర్వాత తమిళనాడులో స్టాలిన్‌కు కూడా పి.కె సేవలందించారు. మొత్తంపైన ఆయన వ్యూహం విజయాలు తెచ్చిపెడుతుందనే అభిప్రాయం ఏర్పడింది. బెంగాల్‌పై ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్‌షా కేంద్రీకరించినా మమత విజయం సాధించడం దీన్ని మరింత పెంచింది.


**కాంగ్రెస్‌లో సందేహాలు**

బెంగాల్‌లో మమత ఘన విజయం తర్వాత తాను వేరే పాత్ర లోకి మారతానని పి.కె చెప్పడం ప్రత్యక్ష రాజకీయ ప్రవేశంగానే భావించారు. బహుశా ప్రాంతీయ పార్టీలలో ఏక నాయకత్వం కారణంగా తనకు అవకాశం వుండదనుకున్న ఆయన కాంగ్రెస్‌లో చేరే ప్రయత్నం చేశారు. ఇందుకు సంబంధించి వచ్చిన కథనాలను ఉభయులలో ఎవరూ ఖండించకపోగా పరోక్షంగా బలపర్చారు. పి.కె ను వర్కింగ్ ప్రెసిడెంటుగా చేర్చుకుంటారని కాదు, వ్యూహకర్తగానే అధికారాలు అప్పగిస్తారని రకరకాల కథనాలొచ్చాయి. ఈ లోగా పంజాబ్‌లో అప్పటి ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ తరపున ప్రచార బాధ్యతలు స్వీకరించడమే గాక క్యాబినెట్ హోదాలో సలహాదారుగా చేరారు. దానిపై కోర్టులో వివాదం రావడంతో రాజీనామా చేసి ప్రచార బాధ్యత నుంచీ తప్పుకున్నారు. అమరీందర్ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి వెళ్లిపోయారు. పి.కె చేరిక విషయం చర్చించేందుకు కాంగ్రెస్ అధిష్టానం ఆంటోనీ, అంబికా సోనీ, కె.సి వేణుగోపాల్ లతో కూడిన ఒక కమిటీని నియమించింది. తన ఐప్యాక్ వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తూనే కాంగ్రెస్‌లో చేరతానని పి.కె పెట్టిన షరతు. వచ్చే ఏడాది యు.పి, పంజాబ్, గోవా, మణిపూర్, ఉత్తరాఖండ్ ఎన్నికలు వస్తాయి. అయితే తాను ఆ ఎన్నికలకు పని చేయనని, ఏడాది చివరలో గుజరాత్ ఎన్నికలతోనే మొదలుపెట్టి లోక్‌సభ ఎన్నికల వరకూ పనిచేస్తానని పి.కె ప్రతిపాదన. ఇలా షరతుల బిగింపుతో చేర్చుకోవడం మొదలెడితే రేపు సమస్యలు వస్తాయని ఆ కమిటీ భావించింది. ప్రతిపక్ష ఐక్యతను ఎలా పెంపొందించాలనే దానిపైనా కాంగ్రెస్‌కూ ఆయనకూ తేడా లొచ్చాయంటారు. పార్టీ తరపున ఆయనతో చర్చలు జరిపిన ఆనంద్ శర్మనే ఇప్పుడు పి.కె పై విమర్శలో ముందుండటం గమనించదగ్గది. శరద్‌పవార్‌ను ముందుపెట్టి ఒక స్వచ్ఛంద సంస్థ వేదికపై గతంలో పి.కె నడిపించిన ప్రతిపక్ష చర్చలు కూడా ఈ కారణంతోనే కాంగ్రెస్ లేకుండా నడిచాయి. తర్వాత మమత ఒకపర్యాయం సోనియాగాంధీని కలుసుకున్నా ఇటీవల పార్లమెంటు సమన్వయం కోసం జరిగిన చర్చలలో పాల్గొనలేదు. ఈ విధంగా చూస్తే తృణమూల్ అధినేత్రి తనే ప్రధాన ప్రతిపక్ష నేతగా ప్రధాని అభ్యర్థిగా ముందుకురావాలని కోరుకోవడానికి పి.కె మాటలు చేతలకు సంబంధం కనిపిస్తుంది. అసలు ఆయనే కాంగ్రెస్ తరపున ముందుండాలని ఆశపడ్డారని కూడా చాలామంది భావిస్తున్నారు. ఈ రెంటికీ కాంగ్రెస్ సిద్ధంగా లేదు.

**అసలు ఆంతర్యం**

200 స్థానాలలో బిజెపిని ఎదుర్కొనేది తామే గనక తమకే కీలక స్థానమని వారింకా వాదిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలే 200 స్థానాల్లో పట్టుకలిగి వుండగా కాంగ్రెస్‌ను అంగీకరించబోవని మరో వాదన. కాంగ్రెస్ అనగానే రాహుల్ గాంధీ పేరు వస్తుందనీ, మోడీ వర్సెస్ రాహుల్ అంటే మొగ్గు మోడీదే అవుతుందని ఈ వాదన చేసేవారు అంటున్నమాట. అయితే అదే సమయంలో మమతను ఇతర ప్రాంతీయ పార్టీలు ఎందుకు ఒప్పుకుంటాయని అవతలివారి ప్రశ్న. మమతతో మంతనాలు జరుపుతూ తనను ప్రమోట్ చేసుకోవచ్చని శరద్‌పవార్ వంటివారు కోరుకుంటున్నారని కూడా చెబుతున్నారు. ఈ మొత్తం గజిబిజిలో తననే ముందకు తెచ్చుకోవాలని ప్రశాంత్ కిశోర్ ప్రలోభం.ఇక్కడ ఒక మాట చెప్పొచ్చు. మొదట్లో రాజులు, జమీందారుల ప్రోద్బలంతో రాజకీయ నేతలు పోటీ చేసి పెత్తనం చేసేవారు. తర్వాత వారే ఆ స్థానం తీసుకున్నారు. ఆ తర్వాత సినీ నటులు ప్రచారానికి పనికి వస్తారనుకుంటే కొన్నిచోట్ల వారే పీఠాలపైకి ఎక్కేశారు. నేరస్త శక్తులను ఉపయోగించుకుంటే వారూ ప్రత్యక్షంగా ముందుకొచ్చారు. కార్పొరేట్ అధిపతులు కూడా పార్లమెంటుకు ఎన్నికవడం, ముఖ్యమంత్రులు కావడం జరిగింది. బిజెపి హిందూత్వ ప్రచారకులుగా వచ్చిన స్వాములు సాధునంతులు ముఖ్యమంత్రులైపోయారు. ఇదే రీతిలో ఈ మార్కెట్ యుగంలో రాజకీయాల మార్కెటింగ్ చేసే ప్రశాంత కిశోర్ వంటివారు కూడా తామే పగ్గాలు చేపట్టాలని ఉవ్విళ్లూరడం ఈ పరిణామం కొనసాగింపే అనుకోవాలి. 1980లో ఇందిరాగాంధీ మొదటిసారి ఈ ఎన్నికల మార్కెటింగ్ ప్రవేశపెడితే తర్వాత రాజీవ్ గాంధీ, వాజ్‌పేయి, మోడీ, సోనియా గాంధీ వంటి వారు, రాష్ట్రాలలో ప్రాంతీయ నాయకులు కొనసాగించారు. అయితే అనేక వైవిధ్యాలతో, భిన్నత్వంతో, బహుళ పక్షాలతో కూడిన భారత రాజకీయాలలో పి.కె చిట్కాలకూ పరిమితులుంటాయి. ఆయా ఎన్నికల నాటి పరిస్థితులలో కాస్త మెరుగైన ప్రచార పద్ధతులను రాజకీయ వ్యూహాలను ఆయన చెప్పి వుండొచ్చు గాని వాస్తవ పరిస్థితులే మూల కారణం. పైగా బిజెపి కీ కాంగ్రెస్‌కూ ప్రాంతీయ పార్టీలకూ వాటివాటి విధానాలు, సిద్ధాంతాలతో ప్రమేయం లేకుండా ప్రచారం, వ్యూహం చెప్పే మార్కెట్ మంత్రజాలం ప్రజాస్వామికమెలా అవుతుంది? దీర్ఘకాలంలో పెరిగిన పాలకవర్గ రాజకీయ పక్షాలు ఆయన సేవలను వినియోగించుకుంటాయి గాని మొత్తం ఆయనకే నాయకత్వం అప్పగించడానికి సిద్ధమవుతాయా? ఈ ప్రశ్నలన్నీ అటుంచి పరస్పర విరుద్ధ పక్షాలకు సేవలందించిన ఆయనను ఏ మేరకు విశ్వసించడమనే ప్రశ్న కూడా వెంటాడుతుంటుంది. విజయం కోసం పి.కె ప్రజలను లేదా ఓటర్లను కుల మత ప్రాతిపదికన లెక్కలు కట్టి మార్కెట్ వినియోగదారులుగా మార్చేస్తారనే విమర్శ కూడా బలంగా వుంది. తనే దేశానికి నాయకుడు కావాలనే ఆయన ఆకాంక్ష ఇప్పట్లో నెరవేరేది కాదు. ప్రత్యామ్నాయాలు ప్రజల చైతన్యం లోంచి, ప్రజానుకూల విధానాల లోంచి వస్తాయి. పోరాట ఐక్యత పాలకుల మెడలు వంచుతుందని ఇటీవల రైతు పోరాటం నిరూపించింది. అలాంటి ప్రసక్తి, ప్రయత్నం లేకుండా మనుషులను బట్టి మారిపోతుందని మమత, రాహుల్, పి.కె ...ఎవరు అనుకున్నా పొరపాటే.

## పుట్టిన రోజు



చిన్ని పాప పుట్టిన రోజు
నాన్న కేకు తెచ్చాడు
మామ గౌను కొన్నాడు
అమ్మ ముస్తాబు చేసింది

పచ్చని గాజులు వేసింది
ఎర్ర గౌనులో మెరిసింది
నల్లని జడలో మురిసింది
తెల్లని కేకును పట్టింది

రంగుల బుగ్గలు కట్టారు
బొమ్మలు ఎన్నో పెట్టారు
రంగుల దీపాలు వేశారు
ప్రాంగణమంతా మెరిసింది

పిల్లలు చుట్టూ చేరారు
శుభాకాంక్షలు చెప్పారు
చిన్ని పాప కేకు కోసింది
అందరికి పంచి పెట్టింది

పిల్లలతో అన్నం తినింది
బాగా చదువుకొమ్మంది
అనాధలకు స్పూర్తి నింపింది
మళ్ళీ వస్తానని చెప్పింది


## విద్యార్థి

చదువు కోరుకొనే వాడు
నడత నేర్చుకొనేవాడు
సలహాలు పొంది తాను
సంస్కారం నేర్చువాడు

సాధనలు చేయువాడు
జవాబులు నేర్చువాడు
శిక్షనూ పొంది తాను
శిక్షణను పొందువాడు

కలలనూ కనేవాడు
సాకారం చేయువాడు
కష్టాలను ఎదిరించీ
ఫలితమును పొందుతాడు

క్రమశిక్షణ నేర్చువాడు



వినయంతో ఉండువాడు
చదువే కర్తవ్యంగా
మునుముందుకు సాగువాడు

## బత్తినేని ట్రస్టు బీపీ షుగర్ మెగా క్యాంపు విజయవంతం

**ప్రముఖ జనరల్ వైద్యనిపుణులు డాక్టర్ టి పవన్ కుమార్**



బోనకల్, డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని మేఘ శ్రీ హాస్పిటల్ నందు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థంగా బిపి షుగర్, దంత ప్రత్యేక మెగా క్యాంపు విజయవంతమైంది. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ బీపీ షుగర్ పేషెంట్లు తప్పనిసరిగా ప్రతి నెల పరీక్షలు చేయించుకుని వైద్యులను సంప్రదించాలన్నారు. బీపీ షుగర్ ఉన్న వారు కొంతమంది మందులు వాడితే అలవాటుగా మారుతాయని అపోహ తో మధ్యలోనే నిలిపివేస్తున్నారు. ఇలా చేయడం వల్ల బీపీ షుగర్ పేషెంట్లు తమ ఆరోగ్యాన్ని తామే నష్టపరచుకుంటారని అన్నారు. జీవనశైలి, ఆహర మార్పులతో, శారీరక వ్యాయామంతో బీపీ షుగర్ లను అదుపులో ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. మండలంలోని బీపీ షుగర్ పేషెంట్లు ట్రస్టు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్, అర్ఎంపీడబ్ల్యూఏ టీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు, దంత వైద్య నిపుణులు ఎస్ ఉదయ్ కిరణ్, సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, ఏలూరు పూర్ణచందు ,క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాద్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు అవగాహన లేదు: భరత్ ఎస్టేట్ వ్యాపారి నల్లగాటి ప్రసన్న రాజు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేది 5ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామ పరిధిలో ఫిబ్రవరి 2020 లో నందికొండ మహేందర్ రెడ్డి అనే రైతు దగ్గర భారత్ ఎస్టేట్స్ వ్యాపారి నల్లగాటి ప్రసన్నరాజు భూమిని కొనుగోలు చేసి ఇటీవల నూతనంగా చదును చేయడం జరిగింది. శ్రీ సాయి విజయ డెవలపర్స్ ఆధ్వర్యంలో భారత్ ఎస్టేట్స్ అనేపేరుతో నిర్మించిన ఈవెంచర్ గల సర్వే నెంబర్ 154 పి 155 లో5 ఎకరాల 36 గుంటలు భూమితో హెచ్ ఎం డి ఎ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుని డిసి అప్రూవల్ పొంది బౌన్ డ్రి చుట్టూ జెండాలు ఏర్పాటు చేశామని ప్రసన్న రాజు తెలిపారు. హెచ్ఎండిఏ సంస్థ వారు హద్దు రాళ్ళు నిర్మించి వెళ్లారని తెలిపారు.ఇదిలా ఉండగా ఈ వెంచర్ పోల్కంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోకి వస్తుంది కనుక గ్రామ పంచాయతీ ద్వారా ఎటువంటి అనుమతి పొందలేదని శనివారం పంచాయతీ సిబ్బంది చే హెచ్ఎండిఎ వారు నిర్మించిన హద్దులను తొలగించగా వాగ్వాదం మొదలైంది. ఎల్ పి నెంబర్ రాగానే లే అవుట్ అనులు మొదలుపెడతానని వ్యాపారి తెలిపగా అనుమతులు లేవని గ్రామ పంచాయతీ సిబ్బందితో హద్దు రాళ్లను కూలదోసి ట్రాక్టర్ లో తీసుకుని వెళ్లడం జరిగిందని తెలిపారు. డబ్బులు అడిగితే ఇవ్వనందుకు నన్ను భయభ్రాంతులకు గురి చేస్తూ పంచాయతీ సెక్రెటరీ రాధతో అన్ పార్లమెంటరీ భాష మాట్లాడానని నాపై కేసు పెట్టించారని ఆరోపణ చేశారు. నిబంధనల ప్రకారమే వంద ఫీట్ల రోడ్డు వదిలానని, అన్ని అనుమతులు పొంది ఎల్ పి నెంబర్ కోసం వేచి చూస్తున్నానని ఇక్కడ ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టడం లేదని పంచాయతీ సెక్రెటరీ ,ఎంపిఓ భూమి పైకి మరోసారి వచ్చి వాస్తవాలను పరిగణలోకి తీసుకోవాలని ప్రసన్న రాజు పత్రికాముఖంగా తెలిపారు. ఎల్పీ నెంబరు వచ్చిన తర్వాత లేఅవుట్ లో నిబంధనల ప్రకారమే నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ నుండి 12 లక్షల రూపాయలు డిమాండ్ చేశారని ఇవ్వనందుకే దాడులు చేస్తూ కేసు బనాయించారని, పొందిన అనుమతి పత్రాలను చూపించి వివరించినా అధికారులకు అర్థం కావడం లేదని ఇక్కడ నాకు న్యాయం జరగదని తెలిసిపోయిందని పూర్తి ఆధారాలతో ఆర్టీఐ కింద దరఖాస్తు దాఖలు చేసి, కలెక్టర్ ను ఆశ్రయిస్తామని తెలిపారు.

## అధికారులకు అవగాహన లేదు

**భరత్ ఎస్టేట్ వ్యాపారి నల్లగాటి ప్రసన్న రాజు**



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 5ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామ పరిధిలో ఫిబ్రవరి 2020 లో నందికొండ మహేందర్ రెడ్డి అనే రైతు దగ్గర భారత్ ఎస్టేట్స్ వ్యాపారి నల్లగాటి ప్రసన్నరాజు భూమిని కొనుగోలు చేసి ఇటీవల నూతనంగా చదును చేయడం జరిగింది. శ్రీ సాయి విజయ డెవలపర్స్ ఆధ్వర్యంలో భారత్ ఎస్టేట్స్ అనేపేరుతో నిర్మించిన ఈవెంచర్ గల సర్వే నెంబర్ 154 పి 155 లో5 ఎకరాల 36 గుంటలు భూమితో హెచ్ ఎం డి ఎ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుని డిసి అప్రూవల్ పొంది బౌన్ డ్రి చుట్టూ జెండాలు ఏర్పాటు చేశామని ప్రసన్న రాజు తెలిపారు. హెచ్ఎండిఏ సంస్థ వారు హద్దు రాళ్ళు నిర్మించి వెళ్లారని తెలిపారు.ఇదిలా ఉండగా ఈ వెంచర్ పోల్కంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోకి వస్తుంది కనుక గ్రామ పంచాయతీ ద్వారా ఎటువంటి అనుమతి పొందలేదని శనివారం పంచాయతీ సిబ్బంది చే హెచ్ఎండిఎ వారు నిర్మించిన హద్దులను తొలగించగా వాగ్వాదం మొదలైంది. ఎల్ పి నెంబర్ రాగానే లే అవుట్ అనులు మొదలుపెడతానని వ్యాపారి తెలిపగా అనుమతులు లేవని గ్రామ పంచాయతీ సిబ్బందితో హద్దు రాళ్లను కూలదోసి ట్రాక్టర్ లో తీసుకుని వెళ్లడం జరిగిందని తెలిపారు. డబ్బులు అడిగితే ఇవ్వనందుకు నన్ను భయభ్రాంతులకు గురి చేస్తూ పంచాయతీ సెక్రెటరీ రాధతో అన్ పార్లమెంటరీ భాష మాట్లాడానని నాపై కేసు పెట్టించారని ఆరోపణ చేశారు. నిబంధనల ప్రకారమే వంద ఫీట్ల రోడ్డు వదిలానని, అన్ని అనుమతులు పొంది ఎల్ పి నెంబర్ కోసం వేచి చూస్తున్నానని ఇక్కడ ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టడం లేదని పంచాయతీ సెక్రెటరీ ,ఎంపిఓ భూమి పైకి మరోసారి వచ్చి వాస్తవాలను పరిగణలోకి తీసుకోవాలని ప్రసన్న రాజు పత్రికాముఖంగా తెలిపారు. ఎల్పీ నెంబరు వచ్చిన తర్వాత లేఅవుట్ లో నిబంధనల ప్రకారమే నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ నుండి 12 లక్షల రూపాయలు డిమాండ్ చేశారని ఇవ్వనందుకే దాడులు చేస్తూ కేసు బనాయించారని, పొందిన అనుమతి పత్రాలను చూపించి వివరించినా అధికారులకు అర్థం కావడం లేదని ఇక్కడ నాకు న్యాయం జరగదని తెలిసిపోయిందని పూర్తి ఆధారాలతో ఆర్టీఐ కింద దరఖాస్తు దాఖలు చేసి, కలెక్టర్ ను ఆశ్రయిస్తామని తెలిపారు.

## అమ్మకానికి సీజ్ వాహనాలు...

హైదరాబాద్, డిసెంబర్ 5, :రాష్ట్రంలోని పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 39 సిపి చట్టం ప్రకారం సీజ్ చేసిన దాదాపు 20వేల వాహనాల దారులకు నోటీసులు ఇచ్చినప్పటికీ తిరిగి తీసుకోని కారణంగా వాటిని వేలం వేసేందుకు పోలీసు శాఖ సిద్ధమైంది. ఈక్రమంలో చోరీకి గురైన వాహనాలతో పాటు మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడిపినా వాహన చోదకుల నుంచి పోలీసులు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటారన్న విషయం విదితమే. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపి జరిమానాలు చెల్లించకుండా తప్పించుకు తిరిగే వాళ్ల వాహనాలు కూడా పోలీసులు జప్తు చేశారు. ఈనేపథ్యంలో రాష్ట్రంలోని పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 39 సిపి చట్టం ప్రకారం సీజ్ చేసిన వాహన యజమానులకు మూడు నోటీసులు జారీ చేసినా యజమాని నుంచి ఎలాంటి స్పందన రాకపోతే పోలీసులు ఆ వాహనాలను వేలం వేయడానికి సిద్ధం చేసినట్లు పోలీసు ఉన్నతాధికారులు వివరించారు. ఇదిలావుండగా కొందరు వాహన చోదకులు పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకుంటారనే భయంతో తిరిగి వాహనాలు తీసుకోవడం లేదన్నది సమాచారం.కాగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని శాంతిభద్రతల విభాగం పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సిసిఎస్ పోలీసులు సీజ్ చేసిన వాహనాలన్నింటిని సిటీ ట్రైనింగ్ సెంటర్ కు అప్పచెప్పారు. దీంతో సిటి ట్రైనింగ్ సెంటర్ వాహనాల వివరాలన్నింటిని ఆన్ లైన్ లో పొందుపర్చి సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రకటన సైతం ఇచ్చారు. వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలున్న వాహనాలను వేలం వేయనున్నామని, వీటిపై ఏమైనా అభ్యంతరం ఉన్నవాళ్లు ఆర్నెళ్ల లోపు సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకొస్తే వారి వాహనాలను అప్పజెప్తామని అధికారులు చెబుతున్నారు. సీజ్ చేసిన ఆన్ లైన్ పెట్టడం వల్ల యజమాని ఒకవేళ తన వాహనం ఉంటే దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, యాజమాన్య పత్రాలు తీసుకెళ్తే పోలీసులు అప్పజెప్పడం జరుగుతుంది. సిటిసి ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ఇచ్చిన ఆర్నెళ్ల లోపే ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. లేనిపక్షంలో ఆయా వాహనాలను వేలం వేసేందుకు అనుమతిస్తారు.గడచిన నాలుగేళ్లలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 15 వేల వాహనాలను వేలం వేయడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 4.25 కోట్లకు పైగా ఆదాయం సమకూరిందని, దీంతో సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోనూ ఇదే విధానాన్ని అవలంబిస్తూ వాహనాలు వేలం వేస్తున్నారు. ఒక్క పోలీసు శాఖలోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని వాహనాలను ఇదే విధానంలో వేలం వేయాలని సోమేశ్ కుమార్ సంబంధిత శాఖలకు సూచించారు. ఈక్రమంలో వేలం వేసే వాహనాలకు సంబంధించి ధర నిర్ణయించే విషయంలోనూ రవాణా శాఖ అధికారులు సాయాన్ని తీసుకుంటున్నారు. కండీషన్ లో ఉన్న బండిని పూర్తిగా పరిశీలించి ఎంవిఐలు ధర నిర్ణయిస్తారు. ఒకవేళ వాహనం తుక్కుగా మారితే దాన్ని కిలో లెక్కన విక్రయించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వేలం ద్వారా పొందిన వాహన యజమానులకు పోలీస్శాఖ ఓ పత్రం అందిస్తుందని, దీంతో సంబంధిత ఆర్టిఎ కార్యాలయాల్లో మూడు నెలలలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని పోలీసు ఉన్నతాధికారులు వివరిస్తున్నారు.

## క్యాంపులు బెంగళూరు టూ గోవా

హైదరాబాద్, డిసెంబర్ 4, :తెలంగాణ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుకు నోటు దుమారం మొదలైంది. తమకు ఓటేస్తే రెండున్నర లక్షలు ఇస్తామని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రలోభాలకు గురిచేస్తున్నారంటోంది అధికార టీఆర్ఎస్ పార్టీ. ఓటమి భయంతోనే ఫిర్యాదులు చేస్తున్నారంటూ ఎదురుదాడి చేస్తోంది కాంగ్రెస్. అటు కరీంనగర్ జిల్లాలోనూ క్యాంపు రాజకీయాలు జోరందుకున్నాయి. సునాయసంగా గెలుస్తామని భావించినా.. ప్రత్యర్థి పార్టీలన్నీ రెబల్కు మద్దతివ్వడంతో గులాబీ వ్యూహం మారుస్తోంది. అటు ఖమ్మంలోనూ సొంతపార్టీ ఓటర్లు చేజారకుండా క్యాంపులనే నమ్ముకున్నాయి పార్టీలు. ఏకగ్రీవం అవుతాయని భావించినా.. సాధారణ ఎన్నికలను తలపిస్తోంది స్థానిక మండలి పోరు.బలం లేకపోయినా ప్రత్యర్థి పార్టీలు బరిలో ఉండటంతో ఓట్లు క్రాస్ కాకుండా కాపాడుకోవడం అధికారపార్టీకి సవాలుగా మారింది. దీంతో మెదక్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలకు చెందిన ఓటర్లను క్యాంపులకు తరలిస్తోంది టీఆర్ఎస్. కరీంనగర్లో భానుప్రసాద్, ఒ.రమణలను బరిలో దింపింది అధికారపార్టీ. అయితే ముందు నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ రవీందర్ సింగ్ రెబల్గా పోటీలో దిగడం.. ఆయనకు బీజేపీ, ఇతర పార్టీలు మద్దతు ఉందన్న ప్రచారంతో టెన్షన్ మొదలైంది. దీంతో ఓటర్లను క్యాంపులకు తరలించిన మంత్రులకు బాధ్యతలు అప్పగించింది.తాజాగా సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రలోభాలకు పాల్పడుతున్నారన్న టీఆర్ఎస్ ఆరోపణలు రాజకీయాన్ని వేడెక్కించాయి. ఆయనపై ఎన్నికల సంఘానికే ఫిర్యాదు చేసింది అధికారపార్టీ. ప్రస్తుతం బెంగళూరు క్యాంప్లో ఉన్న ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లకు బంధువుల ద్వారా జగ్గారెడ్డి ప్రలోభ పెడుతున్నారనేది టీఆర్ఎస్ ఆరోపణ. అడ్వాన్సుగా 50 వేలు, గెలిచిన తర్వాత రెండు లక్షలు ఇచ్చేలా ఒప్పందాలు చేసుకుంటున్నారని అధికారపార్టీ ఆరోపిస్తోంది.తాము ఎవరినీ ప్రలోభ పెట్టలేదంటున్నారు జగ్గారెడ్డి. తనకు బయపడి టీఆర్ఎస్ నేతలు ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదు చేసారని కౌంటర్ ఇచ్చారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, లకు టీఆర్ఎస్ గౌరవం ఇవ్వడంలేదని అందుకే కాంగ్రెస్కు ఓటేస్తారన్న భయం ఉందంటున్నారు జగ్గారెడ్డి. ఓటర్లకు ప్రలోభాలకు గురిచేస్తుందని తాము కాదని.. గులాబీ నాయకులే అంటూ ఆధారాలు బయటపెట్టారు.మొత్తం మీద గతంల స్థానాలు చాలా వరకు ఏకగ్రీవం చేసుకున్న అధికార ఎఖీూ కొన్ని స్థానాల్లో పోటీ అనివార్యమైంది. ప్రత్యర్థులకు బలం నామమాత్రంగానే ఉన్నా క్రాస్ ఓటింగ్ భయాలు వెంటాడుతున్నాయి.

## ఉద్యోగుల భవిష్యత్ కార్యాచరణపై చర్చ




నందిగామ డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి రాష్ట్ర జె ఏ సి పిలుపుమేరకు ఈరోజు ఉద్యోగ ఉపాధ్యాయ కా ర్మిక విశ్రాంత ఉద్యోగ సంఘాల ఆద్వర్యంలో ఏ.పి .ఎన్ జి ఓ హెూమ్ లో ఉద్యోగులసమస్యల పరిష్కా రానికి భవిష్యత్ కార్యాచరణ గూర్చి చర్చించడమై నది. ఈ సందర్భంగా అధ్యక్షులుశ్యామ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్యోగుల సానుకూలమైన డిమాండ్లపై స్పందించకపోవడంతో ఉద్యోగులు అందోళన బాట ప ట్టాలని నిర్ణయించుకోవడం జరిగిందని ,ఎంతో కాలం గా అపరిస్కృతంగా పేర్కొన్న ఉద్యోగులు ఎదురుచూ స్తున్న 11 వ పి .ఆర్ .సి మరియు 7 విడతల డి .ఏ మరియు ఆర్థిక ఆర్థికేతర పరిష్కారానికి చేసిన చేసిన ప్రయత్నాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో , ది 7 వ తారీఖు నుండి ఉద్యమబాట పడుతున్నామ ని, ఈ సందర్భంగాసెప్పడం జరిగిందిఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి ఆవుల రాంబాబు ఏ. పి.టి ఎఫ్ నుండి మద్దినేని నాగేశ్వరావు ,ఎస్.టి యు నుండి వీసం శ్రీధర్ యు టీ ఎఫ్ నుండి కుంచెం ల క్ష్మి నారాయణ, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు గు ప్తా,కె.వి.యెస్.ప్రసాద్ పిల్లి జయరాజ్,మాధవరావు షేక్ భాశు ఎల్లమందయ్య,సాయిరాం,వీరపాల్ పా ల్గొ న్నారు.

## రైల్వే పోలీసులు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి:జిల్లా రైల్వే డిఎస్పి మురళీకృష్ణ



కావలి, డిసెంబర్ 5ప్రజాపాలన ప్రతినిధి : : రైల్వే శాఖలోని పోలీసు అధికారులు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించుటతో పాటు రైల్వేశాఖకు మంచిపేరు తేవాలని నెల్లూరు రైల్వే డిప్యూటీ సూపరింటిండెంట్ టి.మురళీకృష్ణ కోరారు. ఆయన ఆదివారం కావలి రైల్వేస్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపియూడబ్లూజే కృషి: వెంకట్రావు జిల్లా అధ్యక్షుడు



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 4:గన్నవరం మండలం చిన్నఅవుటపల్లి ఏపియూడబ్లూజే గన్నవరం శాఖ ఆధ్వర్యంలో వనసమారాధన అద్యంతం సందడిగా సాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు , ఉపాధ్యాక్షుడు అట్లూరి రాజశేఖర్ కార్యదర్శి మోజేష్ పాల్గొన్నారు. సభా అధ్యక్షతనా మున్నంగి నిరీక్షణరావు నూతనంగా ఎన్నికైన కమీటి సభ్యులను పరిచయం. చేశారు. అనంతరం గన్నవరం యూనియన్ పురోగతి , చేసిన నిరసనలు ధర్నాలు పోరాటాలు , తోటి సభ్యులు అపద కాలంలో ఉంటే సభ్యులు స్పందించిన తీరుని సభకు హాజరైన వారికి నిరీక్షణరావు తెలియజేశారు. సమాజంలో జర్నలిస్టులు పాత్ర కిలకమైందన్నారు. గత రెండున్నర ఏళ్లు నుంచి జర్నలిస్టుల అక్రిడేషన్ , ఇళ్ల స్థలాలు ,కరోనా వైరస్ చనిపోయిన వారికి పరిహారం రాక ఇబ్బందులు పడ్డారని వెంకట్రావు తెలిపారు. కరుణాకర్ సారథ్యం లో కొత్తగా కార్యవర్గం యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కృష్ణాజిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో యూనియన్ శాఖలు కన్నా గన్నవరం నియోజకవర్గ ఏపియూడబ్లూజే శాఖ నూటి నూరు శాతం పటిష్టంగా ఉండటమే కాకుండా ఐక్యతగా ముందుకు సాగటం అందరికి స్ఫూర్తిని కలిగిస్తోందన్నారు. ఇదే స్ఫూర్తితో అన్ని నియోజకవర్గాలు యూనియన్ పటిష్టతకు కృషి చేయాలని మోజేష్ అన్నారు. రాష్ట్ర కమిటీ ఎప్పుడు పిలుపు ఇచ్చిన ముందుండి కార్యక్రమాలు విజయవంతం చేసేది గన్నవరం నియోజకవర్గ శాఖ మాత్రమేనని ఉపాధ్యాక్షుడు అట్లూరి రాజశేఖర్ అన్నారు. ప్రతి ఏట నవంబర్ 24 తారిఖున కార్తీక వనసమారాధన నిర్వహిస్తామని నియోజకవర్గ అధ్యక్షుడు కరుణాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మున్నంగినిరీక్షణరావు ,నాగభూషణం , కోడూరి రామకృష్ణ , నిడమర్తి దావీదు , నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు బడుగు గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు కూరపాటి శ్రీధర్, చాగంటిపాటి వెంకటేశ్వరరావు , కోశాధికారి డేగల నాగరాజు , నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అర్ రాంబాబు , మలిశెట్టీ సుబ్రహ్మణ్యం , మురళీధర్ , షేక్ కరీమ్ , ధారవతు హరికృష్ణ , రెడ్డి రఘు, గంపా వెంకటేశ్వరరావు , తిరుమల శెట్టి రవి , ఎస్డీ లాల్, దాసరి చెంచుకృష్ణ,మాతంగి కిశోర్, నరేష్, శ్రవణ్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ 3 వ రాష్ట్ర మహాసభలను విరాళాలు అందివ్వండి చేయండి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేది 5 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహింపట్నం నియోజకవర్గం తూర్క్ యంజాల్లో జరగబోయే సిపిఎం పార్టీ 3వ రాష్ట్ర మహాసభలకు సందర్భంగా పోల్కంపల్లి గ్రామంలో సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని సిపిఎం పార్టీ భూమి కోసం భుక్తి కోసం పోరాడిన వందల మందికి భూమిని పంపిణీ చసిన ఘనత పోల్కంపల్లి కి ఉందని తెలుపుతూ గతంలో చేసిన పని విధానం గురించి వారికి చెబుతూ విరాళాలు సేకరించడం లో ప్రజలును సిపిఎం పోరాటాల వైపు అడుగులు చేసే విధంగా ఉండాలని అని వారు అన్నారు విరాళాలు సేకరణలో భాగంగా ప్రతి గ్రామం తిరుగుతూ ప్రజా సమస్యల పైన నిరంతరం పని చేసినటువంటి పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని తెలుపుతూ ప్రజల నుండి విరాళాలు సేకరించడంజరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ చెరుకూరి నరసింహ శాఖా కార్యదర్శులు గూడం అశోక్. ఆమని గంటి నరసింహ. గూడెం నరసింహ. కార్యకర్తలు లు కంబాలపల్లి వెంకటేష్. పంది ధనేశ్వరి. పంది యాదగిరి. కంబాలపల్లి ధనంజి. కంబాలపల్లి బాలరాజ్. తదితరులు పాల్గొన్నారు.

## మాజి ముఖ్యమంత్రి రోశయ్యకు శ్రద్ధాంజలి



యాదాద్రి డిసెంబర్ 05 వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అకస్మాత్తుగా మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కృష్ణయ్య నాయకులు బత్తిని సహదేవ్,పాలకూర్ల వెంకటేశం,బొడిగె సాయిలు,అప్పిశెట్టి నరేందర్,రాచమల్ల తిరుపతయ్య,షారోద్దీన్,మునుకుంట్ల ధనంజయ,జూకంటి నరసింహ,కుంభం నారాయణరెడ్డి,ఎమ్మె లక్ష్మయ్య,బైరు సైదులు,బచ్చు చంద్రమౌళి,దండ మల్లికార్జున్,ఎదురుగట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్యకు ఘన నివాళి




యాదాద్రి డిసెంబర్ 05 వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య శనివారం ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్,గజ్జల అమరేందర్ చీకటిమల్ల హరిబాబు,అప్పిశెట్టి సంతోష్,గజ్జెల శ్రీధర్,అప్పిశెట్టి నరేందర్,నువ్వుల శ్రీను,గట్టు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి



యాదాద్రి డిసెంబర్ 05 వలిగొండ ప్రజాపాలన ప్రతినిది పట్టణ కేంద్రానికి చెందిన బొల్లు రవి,గోలుసుల మల్లేశం,కళ్లెం సునీత లు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో బొల్లు రవి 54,500/– వేల రూపాయలు,గొలుసుల మల్లేశం 30,000/–వేల రూపాయలు,కళ్లెం సునీత 18,000/–వేల రూపాయలు మంజూరైన చెక్కులను టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మామిళ్ల రత్నయ్య,అయిటీపాముల రవీంద్ర,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఏడవెల్లి శాంతి కుమార్ నాయకులు అయిటిపాముల సత్యనారాయణ,మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ పోలేపాక బిక్షపతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలేపాక సత్యనారాయణ,పిఎసిఎస్ డైరెక్టర్లు రేగు కొమురయ్య,నానచర్ల శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు బొల్లు సందయ్య నాయకులు పల్లెర్ల రామచంద్రు,పబ్బు వెంకటరమణ,బత్తిని శేఖర్,యండి అఫ్రోజ్,అజామ్,గంగారం రమేష్,పబ్బు శట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ రాజకీయ ప్రముఖులు



మధిర డిసెంబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి :లిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 88. హైదరాబాద్లోని తన నివాసంలో ఉదయం ఆయనకు %ద్రీ% లో అవ్వడంతో స్టార్ ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యలో తుదిశ్వాస విడిచారు. గతంలో తమిళనాడు గవర్నర్గా కూడా పని చేశారు. కొన్నాళ్లుగా రోశయ్య రాజకీయాలకు దూరంగా ఉంటున్నారులి.కొణిజేటి రోశయ్య మృతికి మధిర ఆర్య వైశ్య ప్రముఖులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగ హనుమంతరావు, వర్తక సంఘం అధ్యక్షుడు వేముల తిరుపతి రావు , దేవిశెట్టి రంగారావు, కళ్యాణ మండపం అధ్యక్షుడు కురువెళ్ళ కృష్ణమూర్తి , కనుమూరి. వెంకటేశ్వరరావు. కొంచెం కృష్ణ ప్ర టిఆర్ఎస్ నాయకులు జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మున్సిపల్ చైర్మన మొండితోక లత జయకర్ ఎంపీపీ మండలం లతా వెంకన్న టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం హనుమంతరావు కాంగ్రెస్ నాయకులు కిషోర్ జవాది ఆనందరావుమిర్యాల రమణ గుప్తా దా రా బాలరాజు సిపిఐ నాకు నాయకులు సిపిఐ నాయకులు వేణు బెజవాడ రవి సిపిఎం నాయకులు అదేవిధంగా బీజేపీ నాయకులు టిఆర్ఎస్ నాయకులు కోటా రాంబాబు మొండి తోక సుధాకర్ నాగరాణి సీనియ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరావు రావూరు శ్రీనివాస్ మాజీ శివాలయంనాయకులు కోమటిడ్డి శ్రీనివాస్ ఈసందర్భంగా మాట్లాడుతూ ఆయన లేరనిమరణాన్ని చింతిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారులిరాజకీయ భీష్ముడు కొణిజేటి రోశయ్య రాజకీయ ప్రస్థానం 1933 జూలై 4న గుంటూరు జిల్లా వేమూరులో జననస్వాతంత్ర్య సమరయోధుడు, రైతు నేత ఎన్జీ రంగాకు శిష్యుడుగుంటూరు జిల్లా నిడుబ్రోలులో రాజకీయ పాఠాలునేర్చుకున్నారు.గుంటూరు హిందూ కాలేజీలోవిద్యాభ్యాసం:1968, 1974, 1980, 2009లో %మీాజ%గా ఎన్నిక 1989, 2004లో చీరాల నుంచి ఎమ్మెల్యేగా ఎన్నిక 1998లో నర్సరావుపేట నుంచి ఎంపీగా ఎన్నిక 2009 నుంచి 2010 వరకు ఉమ్మడి ఏపీ సీఎంగాబాధ్యతలు అదేవిధంగా గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అనేక శాఖ మంత్రిగా మాజీ గవర్నర్ గా రాజకీయ దేశ రాజకీయాల్లో ఒక గొప్ప నాయకుడు గా ఏ పదవి చేసి దానికి రాజకీయ గురువు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

## సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సమ్మెను విజయవంతం చేయాలి: టియుసిఐ రాష్ట్ర నాయకులు జాడి దేవరాజ్



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 05, ప్రజాపాలన :సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 9, 10, 11 తేదీలలో కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విదానాలను నిరసిస్తూ సింగరేణి ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చెపట్టనున్న సమ్మెను విజయవంతం చేయాలని టియుసిఐ రాష్ట్ర నాయకులు జాడి దేవరాజ్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని , ప్రభుత్వం విదానాల కు వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన సింగరేణి నాలుగు బ్లాకులను ప్రైవేటు పరం చేయడానికి సిద్ధపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి ప్రైవేటీకరణను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలు అమలు చేయాలని, గని ప్రమాదంలో చనిపోయిన కాంట్రాక్ట్ కార్మికులకు 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, సింగరేణిలో ప్రమాదంతో చనిపోయిన కార్మికులకు కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని , ఓపెన్ కాస్ట్ లను రద్దు చేసి అండర్ గ్రౌండ్ మైనింగ్ లు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ప్రదాన డిమాండ్ లతో కార్మికులు సమ్మె బాట పట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ డిమాండ్లను జాతీయ సంఘాలతో చర్చించి పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## పంట సాగు , ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత ఇవ్వాలి

### ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు




జగిత్యాల, డిసెంబర్ 5 ( ప్రజాపాలన ప్రతినిధి): పంట సాగు , ధాన్యం కొనుగోళ్లలో స్పష్టత ఇవ్వకుంటే క్రాప్ హాలిడే ప్రకటిస్తామని, హాలిడే కొనసాగిన కాలానికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని రైతు ఉద్యమనేత, ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ఆదివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో రైతు సంఘాల ప్రతినిధుల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతు ఉద్యమ నేత ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ విద్యుత్ సవరణ చట్టం రద్దు , వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరల చట్టం కోసం రైతులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలు మానుకొని వెంటనే రైతులకు అనుకూలంగా స్పష్టమైన ప్రకటన చేయాలని లేకుంటే తెలంగాణ ఉద్యమ తరహాలో రాష్ట్ర , జాతీయ స్థాయిలో ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు . ఈ సమావేశంలో రైతు ప్రజా సంఘాల, సమాఖ్య నాయకులు మ్యాడద తిరుపతి రెడ్డి, వెల్దండి గౌతమ్ రెడ్డి, కనపర్తి లింగారావు, కెమ్మసారపు సురేష్, దేవేందర్ రెడ్డి, వేణు, రాజేందర్, ఉమ్మడి జిల్లా ఆర్య వైశ్య సంఘాల అధ్యక్షుడు తాటిపెల్లి రాజన్న,జ్ అల్లాడి తిరుపతి రావు, కిషన్ రెడ్డి, గాజుల రాజు, జుర్రు మల్లేశం, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య చరిత్ర ఘన మైనది




మధిర డిసెంబర్ 5 ప్రజా పాలన : మాజీ ముఖ్యమంత్రి రాజకీయ పండితుడు కురు వృద్దులు స్వర్గీయ శ్రీ కొణిజేటి రోశయ్య సేవలు మరువలేము అని ప్రముఖ సామాజిక సేవకుడు, జానపద కళాకారుడు అయిన లంకా కొండయ్య అన్నారు. ఆదివారం పత్రిక ముఖంగా మాట్లాడుతూ గతంలో ఖమ్మంలో జరిగిన కేంద్ర సాంస్కృతిక బెంగిల్ రు సాంగ్ అండ్ డ్రామా డివిజన్ శాఖ ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ దేవరాయలు రూప వాణి 130 మంది కళాకారులతో జరిగిన కార్యక్రమంలో కృష్ణా దేవరాయ కాలం నాటి గ్రామ పెద్ద గా నటించిన కొండయ్య నటనకు మంత్రముగ్దులైన రోశయ్య లంకా కొండయ్యను ప్రత్యేక%శీ%గా అభినందనలు తెలిపి భారత ప్రభుత్వం పేరిట ప్రసంశాపత్రం ఇవ్వట%శీ% ఆ జ్ఞాపకాలు మరువ లేము అని గత 2019లో హైద్రాబాద్ రవీంద్ర భారతి లో మదర్ థెరిసా ఫౌండేషన్ వారు ఉత్తమ సోషల్ వర్కర్ అవార్డు ప్రధాన%శీ% చేయటం రోశయ్య గారితో ముఖముఖిగా మాట్లాడటం మరువలేని సంఘటన అని పేర్కొంటూ రోశయ్య ఆత్మ శాంతించాలి అని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటింభికులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపు తున్నాను.

## ఘనంగా బాల్ నర్సయ్య వర్ధంతి వేడుకలు



యాదాద్రి డిసెంబర్ 5 వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండలంలోని నేమిలే కాల్వకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త,సీనియర్ టిడిపి నాయకుడు వంగాల బాల్ నర్సయ్య 11 వర్ధంతి సందర్భముగా ఆ గ్రామ స్టేజి వద్ద ఆయన విగ్రహానికి పుల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వంగాల వాను గౌడ్,వంగాల వెంకన్న, వంగాల భిక్షపతి,తుమ్మల వెంకట్ రెడ్డి,మొుగుళ్ల శ్రీనివాస్,గూడూరు శివశాంత్ రెడ్డి,మద్దెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో ఘనంగా అయ్యప్పల ఇరుముడి..



తల్లాడ, డిసెంబర్ 5 (ప్రజాపాలన న్యూస్): మండలంలోని కుర్నవల్లి గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి ఆదివారం ఘనంగా నిర్వహించారు. హరిహరసుతుడు అయ్యప్పస్వామికి 41 రోజులు కఠిన దీక్ష చేసి,పూజలు చేసన్తూ స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణుఘోషలతో అయ్యప్ప సన్నిధానంలో అయ్యప్పలకు, అయిలూరి బిక్ష్మ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో హరీష్ శర్మ చే ఇరుముడి కట్టుకొని శబరిమలైకు పయనమయ్యారు. అనంతరం భక్తులకు మహాఅన్నదాన ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో హానన్యమాత, జంపాల వెంకటరమణ, చింటూ స్వామి, గూడూరు నర్సిరెడ్డి, అన్నెం కోటరెడ్డి పలువురు అయ్యప్ప మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న దుకాణాలకు జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు



కోరుట్ల, డిసెంబరు 05 (ప్రజాపాలన ప్రతినిధి):మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఉన్న వ్యాపార సముదాయాలు మరియు చికెన్,మటన్ దుకాణాలపై దాడులు నిర్వహించి వారి దగ్గర ఉన్న 75 మైక్రాన్ల కన్నా తక్కువ గల సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని వారికి జరిమానాలు విధించారు. ఎక్కువగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను కలిగి ఉన్న ఒక ప్లాస్టిక్ ఏజెన్సీకి 10,000 పదివేల రూపాయల జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ డీ.గజనంద్ , హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ మరియు జవాన్లు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతమనేనిని కలిసిన కూచిపూడి వెంకటేశ్వరరావు..



తల్లాడ, డిసెంబర్ 5 (ప్రజాపాలన న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దెందులూరు మాజీ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను తల్లాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు కలిశారు. సత్తుపల్లి మండలంలోని కాకర్లలో ఆదివారం కమ్మవారి వన సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కూచిపూడి వెంకటేశ్వరరావు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం అందించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో తేదేపా చేపట్టనున్న కార్యక్రమాలు గురించి ఇరువురు చర్చించారు. ఆయన వెంట కొమ్మినేని నరసింహారావు ఉన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ




వెల్గటూర్, డిసెంబర్ 05 (ప్రజాపాలన ప్రతినిధి): స్తంభంపల్లి చెరువులోకి ఉచిత చేప పిల్లలు స్తంభంపల్లి గ్రామంలోని మత్స్యకారుల జీవనోపాధి కోసం ప్రభుత్వం 2లక్షల చేపపిల్లలను మంజూరు చేయగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు శనివారం పెద్ద చెరువులో వదిలారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చెరువులో చెప పిల్లలను వదలడంపట్ల మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్, ఫయాజ్ ఉద్దీన్ మత్స్యకారులు నాగుల రాజయ్య, నాగుల రమేష్, గుమ్ముల రాజయ్య, నాగుల వెంకయ్య, వాసం పల్లి తిరుపతి,నాగుల మహేష్, గుమ్ముల వెంకయ్య, గుమ్ముల గంగన్న, గుమ్ముల రమేష్ నాగుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఎన్‌కౌంటర్‌లో పొరపాటు..

(మొదటి పేజీ తరువాయి)

ఆర్మీ జవాన్లపై కూడా విచారణ కొనసాగనున్నట్లు గవర్నర్ జగదీష్ ముఖి తెలిపారు. నాగాలాండ్ ముఖ్యమంత్రి నెయిఫియు రియో ఆదివారం ఉదయం స్పందిస్తూ, ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. అత్యున్నత స్థాయి సిట్‌ను ఏర్పాటు చేశామని, త్వరలోనే న్యాయం జరుగుతుందని బాధితులకు హామీ ఇచ్చారు. అన్ని వర్గాలు శాంతియుతంగా ఉండాలని ఓ ట్వీట్‌లో కోరారు. ఎన్‌కౌంటర్ అనంతరం.. స్థానికులు భద్రతా బలగాలను చుట్టుముట్టి నిరసనకు దిగారు. అంతే కాకుండా వారి వాహనాలకు నిప్పు పెట్టారు. అయితే ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని నాగాలాండ్ పోలీస్ విభాగం ఆదివారం వెల్లడించింది.

## 14న ఢిల్లీకి అఖిలపక్షం

అమరావతి: రాయలసీమ, నెల్లూరు జిల్లాల తుపాను, వరద బీభత్సాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 14, 15 తేదీల్లో ఢిల్లీకి అఖిల పక్ష బృందం వెళ్లాలని ఆదివారం విజయవాడలో జరిగిన విపక్షాల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్ణయించింది. రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో అపార నష్టం జరిగినా కేంద్ర ప్రభుత్వం తగిన స్థాయిలో స్పందించలేదని సమావేశం అభిప్రాయపడింది. సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ప్రముఖ రైతు నాయకుడు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ..రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. తుపాను వరదలతో ఏర్పడిన నష్టాన్ని పూడ్చడానికి కేంద్రం తక్షణమే సాయం అందించాలని ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య కోరారు.

## సోషల్ మీడియా ఉద్యోగ ప్రకటనలు నమ్మొద్దు: టీటీడీ

తిరుపతి ఎడ్యుకేషన్: టీటీడీలో ఉద్యోగాలంటూ సోషల్ మీడియాల్లో కొందరు పనిగట్టుకుని చేస్తున్న అవాస్తవ ప్రకటనలను నమ్మి మోసపోవద్దని టీటీడీ తెలిపింది. గతంలో టీటీడీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసపు మాటలతో కొంతమంది దళారులు అమాయకుల నుంచి డబ్బులు వసూలు చేసిన సందర్భాలను టీటీడీ గుర్తు చేసింది. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొంది. టీటీడీలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టేటప్పుడు ముందుగా పత్రికల్లో, టీటీడీ వెబ్‌సైట్లో అధికారిక ప్రకటన (నోటిఫికేషన్) ఇవ్వడం జరుగుతుందని తెలిపింది. ఇలాంటి విషయాలపై టీటీడీ గతంలో ప్రజలకు వివరణ ఇవ్వడం జరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి అవాస్తవ ప్రకటనలు నమ్మొద్దని కోరింది. అవాస్తవ ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరించింది.

## కేంద్ర విధానాలపై పోరాటం ఉధృతం చేయాలి

**సమావేశంలో ప్రసంగిస్తున్న రాఘవులు**

**సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు**

పెదవాల్తేరు (విశాఖ తూర్పు): కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం ఉధృతం చేయాలని పార్టీ శ్రేణులకు సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. సీపీఎం గ్రేటర్ విశాఖ కమిటీ ఆధ్వర్యంలో పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో ప్రస్తుత రాజకీయ%--%ఆర్థిక పరిస్థితులు%--%కర్తవ్యం అంశంపై ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా వైరస్ వల్ల దేశంలో పరిశ్రమలు మూతపడి నిరుద్యోగం పెరిగిందని, విద్యా వ్యవస్థ కూడా దారుణంగా దెబ్బతిందన్నారు. మోడీ ప్రభుత్వం కరోనా వైరస్‌ను సాకుగా చూపి అవలంభించిన ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాల వల్ల దేశంలో 10 శాతానికి పైగా నిరుద్యోగం పెరిగిందని దుయ్యబట్టారు. కొత్తగా నేషనల్ మోనటైజేషన్ పేరిట ప్రజా ఆస్తులను 40 ఏళ్ల పాటు ప్రైవేట్‌సంస్థలకు అప్పగించడానికి కేంద్రం సన్నాహాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థలు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, జాతీయ రహదారులు, ప్రభుత్వ భూములను ప్రైవేట్‌కి కట్టబెడుతున్నారన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్రంపై పోరాటానికి అఖిలపక్షాలను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, 78 వార్డు కార్పొరేటర్ డాక్టర్ బీ.గంగారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్.నరసింగరావు, జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, అధికసంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# హీరోలు తెలుగు బాగా నేర్చుకుని నటిస్తే బాగుంటుంది..

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్యలు..

హైదరాబాద్:: దేశ భాషలందు తెలుగు లెస్స.. భారతదేశంలోని అతిప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. అలాంటి తెలుగు భాష.. ఇప్పుడు నిరాదరణకు గురవుతోంది. ఇది ఎవరో తెలుగు పండితుడో.. లేక తెలుగు మాస్టారో చెప్తున్న మాట కాదు. సాక్షాత్తూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ ఆవేదన ఇది. ఘంటసాల శతజయంతి వేడుకల సందర్భంగా తెలుగు సినీ నటీనటులకు క్లాస్ తీసుకున్నారు ఎన్వీ రమణ. తెలుగు భాషకు సంబంధించి ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. తెలుగు భాష ఉచ్చారణ బాగా నేర్చుకుని నటిస్తే బాగుంటుందని సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ ఎన్వి రమణ టాలీవుడ్ నటులకు సూచించారు. గాయకులు కూడా తెలుగు సరిగా నేర్చుకుని పాడాలన్నారు. అప్పట్లో ఎన్టీఆర్, ఏఎన్నార్ కూడా తెలుగు రాకపోయినా,



డ్యాన్స్ రాకపోయినా మద్రాస్‌లో కొన్ని నెలల పాటు ప్రాక్టీస్ చేశారని, తెలుగు రాకపోతే అవమానంగా భావించవద్దన్నారు. అలాగే ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు తెలుగు నేర్చుకునేలా ప్రోత్సహించాలని హైదరాబాద్‌లో జరిగిన ఘంటసాల శతజయంతి సభలో సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ సూచించారు.

# వాళ్లు పీఏలా? వసూల్ రాజాలా?

అక్రమాలకు పాల్పడుతున్నా మందలించరా?

కీచకుల్లా వ్యవహరిస్తున్నా సమర్థిస్తారా?

కబ్జాకోరులను వెంటబెట్టుకుని ఏమి సాధిస్తారు?

ఓ ఎమ్మెల్యేకు సాధారణ కార్యకర్త లేఖాస్త్రం

వారి అక్రమాలను ప్రశ్నిస్తూ సుదీర్ఘ లేఖ

నియోజకవర్గంలో కలకలం

విజయవాడ :జిల్లాలో ఓ నియోజకవర్గానికి అధికార పార్టీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధి ఆయన. తన నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు మండలానికి ఒకరు చొప్పున తన సొంత మనుషులను పీఏ కమ్ మండల ఇన్‌చార్జ్‌గా నియమించారు. వాళ్లు ఎన్ని అక్రమాలు చేసినా.. అవినీతికి పాల్పడినా ఏనాడూ మందలించలేదు. అది ఆయన బలహీనత. ఈ తీరును సహించలేక పార్టీని నమ్ముకున్న నాయకులంతా దూరమవుతున్నా పెదవి విప్పలేదు.. ఇది ఆయన చేస్తున్న పెద్ద తప్పు. నియోజకవర్గంలోని ఏకైక మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లోనూ ఆయన అనుచరగణం ఆగడాలు తీవ్ర ప్రభావమే చూపాయి. ధనం.. దౌర్జన్యం ఆపార్టీని ఒడ్డున పడేయలేకపోయాయి. అది ఆయన గుర్తించేందుకు సిద్ధపడని వైఫల్యం. ఆ వైఫల్యమే ఇప్పుడు కొంపముంచుతోంది. నియోజకవర్గంలో పార్టీని బీటలువార్చుతోంది. ఈ అన్ని లోపాలపై వేదనతో తాజాగా అధికార పార్టీకి చెందిన ఓ సాధారణ కార్యకర్త ఆ ప్రజాప్రతినిధికి రాసిన లేఖ ఇప్పుడు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. ఆరు పేజీల ఈ సుదీర్ఘ లేఖ నియోజకవర్గ అధికార పార్టీ నాయకుల్లో చర్చనీయాంశంగా మారింది.



ఆ లేఖలో ఏముందంటే..!

నియోజకవర్గ కేంద్రంగా పనిచేసే పీఏ కమ్ మండల ఇన్‌చార్జ్ పార్టీలో ఉన్న కొందరు నాయకుల మధ్య గొడవలు సృష్టించి, వారు గొడవల్లో ఉండగా, తాను చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, లక్షల రూపాయలు జేబులో వేసుకుంటున్నారు. ప్రతి పనికీ ఒక రేటు మాట్లాడుకొని, అందుకు పోలీస్ అధికారుల సహకారం తీసుకుని పనులు చక్కబెట్టేస్తున్నారు.

వ్యభిచార గృహాల నిర్వహణకు ఓ రేటు.. అక్రమ మద్యం తరలింపునకు ఒక రేటు.. పేదల బియ్యం అక్రమ రవాణాకు ఒక రేటు.. ఇలా ఏ అక్రమ వ్యాపారాన్ని నిర్వహించాలన్నా ఈ పీఏకి కొంత ముట్టజెప్పాల్సిందే. ఖాళీగా కనిపించే స్థలాలను కబ్జా చేయడం, సెటిల్‌మెంట్స్‌కు పిలవడం, స్థలాల ఓనర్లకు కబ్జాదారుల మధ్య గొడవలు సృష్టించి, వాటిని పరిష్కరించడం పేరుతో ఇద్దరీని ఎంతోకొంత దండుకోవడం.. ఈ పీఏకు వెన్నతో పెట్టిన విద్య. ఇలా ప్రతి పనికీఒక ధరను నిర్ణయించి, నెలకు రూ.30 నుంచి రూ.40 లక్షల వరకు దండుకుంటున్నారని ఆ లేఖలో ఆరోపించారు.

'పార్టీ కోసంకష్టపడిన మైలవరం మండలం చంద్రాల గ్రామానికి చెందిన ఓబీసీ నాయకురాలి కుమార్తెను పీఏగా చెప్పుకుంటున్న వ్యక్తి మోసం చేశాడంటూ స్వయాన ఆమె తల్లి మీ దృష్టిలో పెట్టినా మీరు పట్టించుకోకపోవడానికి కారణం ఏమిటి?' అని ఆ లేఖలో ప్రజాప్రతినిధిని ప్రశ్నించారు.

'తెలంగాణ మద్యం లారీని బోర్డర్ దాటించి రూ.2 లక్షలు లాగేసి, ఆ మొత్తాన్ని ఓ ఉన్నతాధికారి, మీ పీఏ పంచుకున్న మాట.. వీరికి మీ బామ్మర్ది వత్తాసు పలుకుతున్న మాట వాస్తవం కాదా?' అని లేఖలో నిలదీశారు.

'నియోజకవర్గ కేంద్రంతోపాటు చుట్టుపక్కల మండలాల్లో రోజుకోచోట పేకాట నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని ఓ మండలానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి, నియోజకవర్గ కేంద్రానికి చెందిన ప్రస్తుత ప్రజాప్రతినిధి కనుసన్నల్లో పేకాట శిబిరాలు నడుస్తున్నాయి. శిబిరాల నిర్వహణ ద్వారా లక్షలు వసూళ్లు చేస్తున్నారు. ఈ విషయం మీకు తెలియదనుకోవాలా?' అని లేఖలో పేర్కొన్నారు.

'నియోజకవర్గంలోని ఏకైక మున్సిపాలిటీలో ఉన్న ఇద్దరు పీఏల తీరు మరీ దారుణం. ఓ పీఏ తన కామకలాపాల కోసం పచ్చని కాపురాల్లో చిచ్చు రేపుతాడు. ప్రభుత్వ పథకాల కోసం వచ్చే అమాయక అతివల్ని లొంగదీసుకొని తన కోర్కెలు తీర్చుకుంటాడు. ఇటీవల ఒక మహిళతో అడ్డంగా ఆమె భర్తకు దొరికిపోయి, లక్షలు చెల్లించి గుట్టుచప్పుడు కాకుండా సెటిల్ చేసుకున్నారన్న విషయం మీకు తెలియదా?' అని లేఖలో ప్రశ్నించారు. తాను మోజుపడిన మహిళతో పార్టీలోని ఓ వ్యక్తి మాట్లాడినందుకు అతనిపై కక్ష కట్టి, కౌన్సిలర్ టికెట్ రాకుండా చేశాడని సీటు రాని వ్యక్తి వాపోతున్నారు.

'మరో పీఏ వలంటీర్లతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడన్న ఆరోపణలను పలువురు మీ దృష్టికి తీసుకొచ్చినా మీరు చేసింది ఏమీ లేదు. తనతోపాటు మందు తాగే వ్యక్తికి కొండపల్లి మున్సిపల్ చైర్మన్ పదవి కట్టబెట్టేందుకు చేసిన ప్రయత్నంలో సుమారు నలుగురు కౌన్సిలర్లు ఓటమి పాలయ్యారనే ఆరోపణలున్నాయి.'

# రోశయ్య జీవితం నేటితరానికి ఆదర్శం

ఉయ్యూరు, డిసెంబరు 4 : విలువలతో కూడిన రాజకీయాలు నడిపిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నేటితరానికి ఆదర్శమని పలువురు ప్రస్తుతించారు. రోశయ్య మృతి పట్ల ఆర్యవైశ్యసంఘం, వాసవీ క్లబ్ ఉయ్యూరు సర్కిల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. సంఘ నాయకుడు బాబ్జీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోశయ్య చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోశయ్య సేవలను గుర్తుచేశారు. ప్రధాన సెంటర్ సర్కిల్ వరకు నల్లబ్యాడ్జిలు ధరించి మౌన ప్రదర్శన చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మాజీ ఈసీ మెంబర్ వెంట్రప్రగడ వీరాంజనేయులు, వాసవీ క్లబ్ ఫౌండర్ ప్రసి డెంట్ బాబ్జి, పరసా నాగరాజు, ఆర్యవైశ్య సంఘ నాయకులు చెక్కా సుబ్బారావు, బెజవాడ నాగభూషణం, గోపి, ఊర నాగిన్, బాలాజీ, కిషోర్, నాగరాజు బాల పాల్గొని నివాళులర్పించారు.

హనుమాన్‌జంక్షన్

హనుమాన్‌జంక్షన్ : ఎన్నో ఉన్నత పదవులు ద్వారా తనదైన వ్యక్తిత్వాన్ని, పాలన పటిమను చూపిన కొణిజేటి రోశయ్య జీవితం నేటితరం రాజకీయ నేతలకు ఆదర్శనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పైడి సుధాకర్ ఆధ్వర్యంలో దివంగత తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సంతాప సభను నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోశయ్య మృతి తీరనిలోటని పేర్కొన్నారు.




# ఏలూరు జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ

ఏలూరు ప్రజా పాలన ప్రతినిధి : దెందులూరు: నియోజకవర్గంలో నలుగురు జెడ్పీ టీసీ సభ్యులు జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీల్లో చైర్మన్, మెంబర్లుగా నియమితులయ్యారు. శని వారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో పెదవేగి జెడ్పీటీసీ సభ్యుడు పెనుమాల విజయ్ బాబు, జెడ్పీ సోషల్ వెల్ఫేర్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా నియమి తులయ్యారు, దెందులూరు జెడ్పీటీసీ సభ్యురాలు నిట్టా లీలా నవకాంతం జెడ్పీ సోషల్ వెల్ఫేర్ స్టాం డింగ్ కమిటీ మెంబర్గా నియమితులయ్యారు. ఏలూరు మండల జెడ్పీటీసీ సభ్యురాలు మండల సరస్వతి జెడ్పీ స్త్రీ శిశు సంక్షేమ స్టాండింగ్ కమిటీ మెంబర్ నియమితులయ్యారు. పెదపాడు మం డల జెడ్పీటీసీ సభ్యురాలు గంటా పద్మశ్రీ జెడ్పీ వర్క్స్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా నియమితుల య్యారు. వీరంతా ఐదేళ్ళపాటు ఈ పదవుల్లో కొన సాగుతారు. రెండు నెలలకు ఒకసారి కమిటీల అమలు తీరుపై సమీక్ష నిర్వహిస్తారు. సంబంధింత శాఖల పనితీరు నిమిత్తం కార్యాలయాల పరిశీలనపెనుమాల విజయ్ బాబు జడ్పిటిసి పెదవేగినిట్టా లీలా నవకాంతం జెడ్ పి టి సిదెందులూరు మండల సరస్వతి జడ్పిటిసి ఏలూరుగంట పద్మశ్రీ జడ్పిటిసి పెద్దపాడుచేస్తారు. నలుగురు జెడ్పీటీసీ సభ్యులు జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ నెంబర్లు గా నియమితులయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య శాఖ మంత్రులు ఆళ్ల నాని ఎంపీ కోటగిరి శ్రీధర్ దెందులూరు ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరి, కొఠారి రామచంద్ర రావు దెందులూరు నియోజకవర్గ ప్రజాప్రతినిధులకు వైయస్ఆర్సీపీ అభిమానులకు అక్కాచెల్లెళ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## భారత్ రానున్న రష్యా అధ్యక్షుడు పుతిన్..



ఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటనకు రానున్నారు. ఆయన పర్యటన డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. పుతిన్ భారతదేశంలో ఈసారి జరిపే పర్యటన గతంలో కంటే చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకుని, ఆపై వార్షిక సదస్సులో పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చిస్తారు. గత సంవత్సరంలోనే ఆయన రావాల్సి ఉన్నా కరోనా వైరస్ మహమ్మారి కారణంగా భారతదేశానికి రాలేకపోయారు. గత ఐదారేళ్లలో ఎన్నడూ లేనంతగా పుతిన్ పర్యటన ఎందుకు ప్రాధాన్యత సంతరించుకుందనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. దీనికి అతిపెద్ద కారణం అమెరికాపై ఆధారపడటమే. ఒక దేశంపై ఎక్కువ ఆధారపడటం మరొక దేశానికి దూరం చేస్తుంది. ప్రస్తుతం భారత్ పరిస్థితి అదే. అమెరికాకు భారత్ దగ్గర కావడంతో రష్యాతో ఇబ్బందులు ఉన్నాయి. రష్యా అనేక విషయాలలో అమెరికాతో ఉద్రిక్తతలను కలిగి ఉంది. దీంతో అది అమెరికాతో భారతదేశపు సన్నిహిత సంబంధాలపై కూడా ఒక కన్నేసి ఉంచుతుంది. అయితే అమెరికాపై ఎక్కువ ఆధారపడటం సరికాదని భారత్ గతంలోనే గ్రహించింది.

క్వాడ్ నుండి ఓకస్ వరకు

క్వాడ్ గ్రూప్‌లో అమెరికా, ఆస్ట్రేలియా, భారత్, జపాన్ ఉన్నాయి. అయితే అకుస్‌లో యూఎస్,యూకే, ఆస్ట్రేలియా మాత్రమే ఉన్నాయి. భారత్, జపాన్‌లను దానికి దూరంగా ఉంచారు. అదే సమయంలో, పూర్తి ఒప్పందం లేకుండానే అమెరికా తన సైన్యాన్ని ఆఫ్ఘనిస్తాన్ నుండి ఉపసంహరించుకున్న తీరు సౌదీ అరేబియాతో సహా గల్ఫ్ దేశాలలో ఆందోళనలకు దారితీసింది. అమెరికా అకస్మాత్తుగా ఆఫ్ఘనిస్తాన్‌ను విడిచిపెట్టిన విధంగా, మనకు కూడా అలాగే చేయగలదని భయం కూడా ఉంది. రష్యాతో సంబంధాలను బలోపేతం చేసుకోకపోతే రష్యా క్రమంగా చైనాకు దగ్గరవుతుందని భారత్ కూడా గ్రహించింది.

భారత్, చైనాల మధ్య ఉద్రిక్తత కొనసాగుతోంది

ప్రస్తుతం భారత్, చైనా మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా మారుతున్నాయి. గత ఏడాది లడఖ్‌లో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత, రెండు దేశాలు తమ సైనిక బలంపై ఎక్కువ శ్రద్ధ పెట్టడం ప్రారంభించాయి. అటువంటి పరిస్థితిలో, భారతదేశం రష్యా నుంచి %ఎా%-400 క్షిపణి రక్షణ వ్యవస్థను తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఈ క్షిపణి రక్షణ వ్యవస్థ డెలివరీ అలాగే అనేక రక్షణ ఒప్పందాల గురించి ఇప్పుడు ప్రధాని మోడీ పుతిన్‌తో మాట్లాడవచ్చు. భారతదేశం ఫ్రాన్స్, ఇజ్రాయెల్‌తో సహా అనేక దేశాల నుండి రక్షణ పరికరాలను కొనుగోలు చేస్తుంది. కాబట్టి ఈ విషయంలో రష్యాతో మరింత బలంగా అనుసంధానం అయితే, ఎటువంటి హాని జరగదు.

అందరి దృష్టి ఎస్-400 డీల్‌పైనే..

పుతిన్, మోడీల మధ్య సోమవారం జరిగే సమావేశం పైనే అందరి దృష్టీ ఉంది. ఎందుకంటే, %ూఅ%-400 మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్ డెలివరీపై వీరి మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. దీని సరఫరా ఇప్పటికే ప్రారంభమైంది. దీని కొనుగోలు విషయంలో భారత్‌పై అమెరికా ఆంక్షలు విధించే ముప్పు కూడా ఉంది. కానీ రక్షణ కొనుగోళ్లకు సంబంధించిన విధానం 'వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి' ద్వారా ఉంటుందని అమెరికాకు భారత్ స్పష్టం చేసింది. భారత్ అమెరికాకు ఎంత దగ్గరవుతుందో, రష్యాకు అంతగా దూరమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో రష్యా-భారత్ మధ్య సంబంధాల్లో ఉన్న కొద్దిపాటి దూరాన్ని తొలగించి, బంధం బలపడాలంటే పుతిన్ రాక ఎంతో కీలకం.



## సీడెడ్ లో "అఖండ" స్యూర్ షాట్ గా కొట్టేది ఇంతట.!




గతంలో నందమూరి బాలకృష్ణ మరియు మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన చిత్రాలు "సింహా" మరియు "లెజెండ్" సినిమాలకు వాటి బాక్సాఫీస్ లెక్కలు రికార్డులు ఎలా చూసుకున్నామో ఇప్పుడు మళ్ళీ తమ హ్యాట్రిక్ సినిమా "అఖండ" తో గుర్తు చేస్తున్నారు. విడుదలైన ప్రతి చోట కూడా ఈ చిత్రం మొదటి రోజు నుంచి భారీ వసూళ్లతో కొనసాగుతూ జెట్ స్పీడ్ లో దూసుకెళ్తుంది. అయితే ఏపీ మరియు తెలంగాణాలో మంచి స్ట్రాంగ్ గా ఉన్న అఖండ చిత్రం మాస్ సినిమాలకు స్ట్రాంగ్ బేస్ అయ్యినటువంటి సీడెడ్ లో దమ్ము చూపుతున్నట్టు తెలుస్తుంది. అయితే అఖండ చిత్రం అక్కడ మూడో రోజు 1.8 కోట్లు కలెక్ట్ చెయ్యగా ఫైనల్ రన్ లో 12 కోట్లు స్యూర్ షాట్ గా కలెక్ట్ చేస్తుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మరి సీడెడ్ లో అఖండ ఎక్కడ ఆగుతుందో చూడాలి.

## అనసూయ భరద్వాజ్ తండ్రి కన్నుమూత.!



తెలుగు బుల్లితెర దగ్గర తనదైన యాంకరింగ్ మరియు లుక్స్ తో ఆకట్టుకునే టాప్ మోస్ట్ యాంకర్ లలో అనసూయ భరద్వాజ్ ఒకరు. ఈటీవీ ఛానెల్లో ప్రసారం అయ్యే జబర్దస్త్ షో ద్వారా మంచి ఫేమ్ తెచ్చుకొని ఇపుడు భారీ చిత్రాల్లో నటిస్తూ రెండు చోట్లా కూడా సాఫీగా జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఇప్పుడు అనసూయ ఇంట తీరని విషాదం నెలకొంది. తన తండ్రి ఖస్బ సుదర్శన్ రావు గారు ఈరోజు తన 63 వ ఏట కన్నుమూయడం జరిగింది. అయితే కారణం కూడా తెలుస్తుంది. ఆయన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ తార్నాకలో తుది శ్వాస విడిచారట. దీనితో అనసూయ ఇంట తీరని విషాదం నెలకొంది.

## మాస్ మహారాజ్ నుంచి ఓ మాసివ్ అనౌన్స్మెంట్..గెట్ రెడీ




మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన లాస్ట్ చిత్రం "క్రాక్" తో సాలిడ్ హిట్ అందుకోవడమే కాకుండా గట్టి కం బ్యాక్ ని అందుకున్నారు. ఇక ఈ బూస్టప్ తో ఈ ఒక్క ఏడాదిలో నాలుగు సినిమాలు రవితేజ స్టార్ట్ చేసి వాటిని జెట్ స్పీడ్ లో కంప్లీట్ చేస్తున్నారు. మరి ఈ సాలిడ్ చిత్రాల్లో నూతన దర్శకుడు శరత్ మందవ తెరకెక్కిస్తున్న చిత్రం "రామారావు ఆన్ డ్యూటీ". ఇంట్రెస్టింగ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతున్న ఈ చిత్రం మంచి అంచనాలు నెలకొల్పుకొని ఉండగా ఇప్పుడు మేకర్స్ ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. రేపు డిసెంబర్ 10న ఉదయం 10 గంటల 8 నిమిషాలకు ఓ మాసివ్ అనౌన్స్మెంట్ ఇస్తున్నట్టుగా ప్రకటించారు. మరి ఈ అప్డేట్ ఏంటో వేచి చూడాలి. ఇక ఈ చిత్రంలో మజిలీ ఫేమ్ దివ్యాన్షా కౌశిక్ హీరోయిన్ గా నటిస్తుండగా సామ్ సి సంగీతం అందిస్తున్నాడు.

## కియరా..
## పెళ్లికి పిలవని పేరంటం..



బాలీవుడ్ తో పాటు సౌత్ లోనూ క్రేజీ సినిమాల్లో నటిస్తోంది కియరా అద్వాణీ. ఈ బ్యూటీ వరుస ఫోటోషూట్లు మతులు చెడగొడుతున్నాయి. కియరా లేటెస్ట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో హీట్ పుట్టిస్తోంది. దాంతో పాటే కియరా గురించి ఒక ఆసక్తికర టాపిక్ నెటిజనుల్లో వైరల్ గా మారింది. ఇంతకీ అదేంటీ అంటే.. కియరాని పెళ్లికి పిలవలేదుట. అది కూడా తన క్లోజ్ ఫ్రెండ్!! ఎవరా ఫ్రెండ్ అంటే.. ది గ్రేట్ లస్ట్ స్టోరీస్ ఫేం విక్కీ .. హాట్ హంక్.. విక్కీ కౌశల్-కత్రినా కౌఫ్ వివాహం రాజస్థాన్ లోని సవాయ్ మాధోపూర్ లో జరుగనున్న సంగతి తెలిసిందే. ఈ నెల9న బ్యాండ్ బాజాకు రంగం సిద్ధమైంది. కుటుంబ సభ్యులు..అత్యంత సన్నిహితులు..కొంత మంది బాలీవుడ్ ప్రముఖుల సమక్షంలోనే ఈవేడుక జరుగుతుంది. కేవలం 120 మంది అతిథులు మాత్రమే హాజరవుతున్నారు. అయితే ఈ వేడుకకు బాలీవుడ్ నటి కియారా అద్వాణీకి పిలుపు అందలేదని తెలిసింది. అజెండా అజ్ తక్ లో జరిగిన చాట్ లో ఈ టాపిక్ డిస్కషన్ కి వచ్చింది. కోస్టార్ విక్కీ కౌశల్ పెళ్లి గురించి కియారాని అడిగితే ఏమని స్పందించిందంటే?..సునాతో హైపర్ పతా నహీ..ముఝే తోహ్ ఇన్విట్ నహీ కియా అని అంది. అంటే నిజంగా నేను విన్నాను.. కానీ నాకు ఏమీ తెలియదు. నాకు ఇప్పటివరకూ పెళ్లికి ఆహ్వానమైతే అందలేదని తెలిపింది. ఇక కియారా-విక్కీ కౌశల్ జంటగా కొన్ని వెబ్ సిరీస్ ల్లోనూ లస్ట్ స్టోరీస్ లోనూ నటించారు. నెట్ ఫ్లిక్స్ నిర్మించిన లస్ట్ స్టోరీస్ కి ఆ ఇద్దరు కారణంగా మంచి పేరొచ్చింది. ఆ తర్వాత ఇద్దరు మంచి స్నేహితులు కూడా అయ్యారని బాలీవుడ్ వర్గాల సమాచారం. కత్రినా- కియారా మధ్య కూడా మంచి రిలేషన్ ఉంది. ఇద్దరు వ్యక్తిగత ఫోటో షూట్లలో కూడా జంటగా పాల్గొంటారు. కానీ ఇప్పుడు విక్కీ- క్యాట్ వివాహానికి మాత్రం కియారాకి ఆహ్వానం అందకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. అయితే కియారా మీడియాకి నిజమే చెప్పిందా? లేక ఆహ్వానం అందలేదు అని జోక్ చేసిందా? అన్నది మరో సందేహం. ఎందుకంటే కియారా అన్ని విషయాల్ని ఓపెన్ గా చెప్పదు. ఎంతో డౌన్ టూ ఎర్త్. అప్పుడున్న పరిస్థితుల్ని బట్టి స్పందిస్తుంది. కేవలం అతికొద్ది మంది సమక్షంలోనే వేడుక జరుగుతుంది కాబట్టి తాను వెనక్కి తగ్గాలనే ఉద్దేశంతో అలా మాట్లాడిందా? అని కొంత మంది సందేహం వ్యక్తం చేస్తున్నారు.

## మనీ హెయిస్ట్' ఫైనల్స్ పై ..
## రాశీ ఖన్నా ఎగ్జైట్మెంట్.!



ప్రపంచ వ్యాప్తంగా కూడా ఓటిటి వీక్షకులు ఎంతగానో ఎంజాయ్ చేస్తున్న ది మోస్ట్ అవైటెడ్ వెబ్ సిరీస్ "మనీ హెయిస్ట్". దిగ్గజ స్ట్రీమింగ్ యాప్ నెట్ ఫ్లిక్స్ లో ఇటీవల స్ట్రీమింగ్ కి వచ్చిన ఈ గ్లోబల్ హిట్ వెబ్ సిరీస్ మొన్న డిసెంబర్ 3న చిట్టచివరి సీజన్లో వాల్యూమ్ 2 ని స్ట్రీమింగ్ కి తీసుకొచ్చి ఒక ముగింపు ఇచ్చింది. అయితే మన స్టార్ నటుల్లో కూడా దీనికి ఫ్యాన్స్ ఉన్నారు. మరి వీరిలో గ్లామరస్ స్టార్ హీరోయిన్ రాశీ ఖన్నా కూడా ఉన్నట్టుగా ఇప్పుడు కన్ఫర్మ్ అయ్యింది. ఈ ఫైనల్ చాప్టర్ ని తాను కూడా కంప్లీట్ చేసినట్టు ఉంది అందుకే ఓ పోస్ట్ కూడా పెట్టగా అది వైరల్ అవుతుంది. ఎంత ఎమోషన్స్ తో కూడిన రోలర్ కాస్టర్ లా ఉంది మనీ హెయిస్ట్ ఫైనల్స్ అంటూ తన ఎగ్జైట్మెంట్ తో కూడిన రెస్పాన్స్ ని అందించింది. అంటే ఈ గ్యాప్ లో తాను కూడా ఈ సీజన్ ని కంప్లీట్ చేసేసింది అని చెప్పాలి. ప్రస్తుతం అయితే రాశీ పలు టాలీవుడ్ మరియు కోలీవుడ్ చిత్రాలు చేస్తూ బిజీగా ఉంది.

## సెన్సార్ కార్యక్రమాలను పూర్తి
## చేసుకున్న గమనం విడుదల కి సిద్ధం!




శ్రియా శరణ్, నిత్యా మీనన్, శివ కందుకూరి, ప్రియాంక జవాల్కర్, సంచారన్, బిత్తిరి సత్తి, రవి ప్రకాష్ ప్రధాన పాత్రల్లో సుజనా రావు దర్శకత్వం లో తెరకెక్కిన అంతాలజీ చిత్రం గమనం. క్రియా ఫిల్మ్ కార్పొరేషన్ మరియు కాలి ప్రొడక్షన్స్ ల పై రమేష్ కరటూరి, వెంకీ పుషడపు, జ్ఞాన శేఖర్ వి.ఎస్ లు సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు, విడియోలు విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం ను డిసెంబర్ 10 వ తేదీన విడుదల కి సిద్ధం అవుతోంది. ఈ మేరకు ఇందుకు సంబంధించిన పూర్తి పనులని చిత్ర యూనిట్ శరవేగంగా పూర్తి చేస్తోంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. క్లీన్ యూ సర్టిఫికెట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించిన సరికొత్త పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. అది కాస్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. ఇళయరాజా సంగీతం అందిస్తున్న ఈ సినిమా పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
E-mail : info.hyd@snehamacsltd.com Visit us : www.snehamacsltd.com
స్నేహ మాక్స్‌లో
మీ డిపాజిట్ 7 సం॥లలో
రెండింతలు @ డబుల్
దసరా పండుగ / భీమ్ దీక్షా సందర్భముగా
ప్రత్యేక ఆఫర్లు
1. మీ పుట్టిన రోజు, పెళ్ళి రోజు లాంటి శుభాకార్యక్రమాలను 7 సం॥లలో మాస్టర్ కీ టీవిలో ఉచితం ప్రసారం చేయబడును.
2. మీ వార్తను మాస్టర్ కీ టీవిలో ప్రసారం చేయబడును.
రండి... కదలిరండి...!
జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్
Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్
సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355
పొన్నూరు 9989917763
విజయవాడ 9000621111
తిరుపతి 9440077239
విశాఖపట్నం 0891-2791205 7660027696

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com